జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :242 పేజీలు 8 వెల : 5 మంగళవారం 20 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి

పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్


| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# పథకాల అమలులో పారదర్శకత ముఖ్యం

**క్షేత్రస్థాయిలో ప్రజలకు పథకాలు చేరాలి**
**కార్యక్రమాల అమలుకు మళ్లీ ఆకస్మిక తనిఖీలు**
**సమీక్షలో అధికారులతో సిఎం చంద్రబాబు**



అమరావతి పథకాల అమలుతీరును, అధికారుల పనితీరును బేరీజు వేస్తానని, ఇందుకోసం మళ్లీ ఆకస్మిక తనిఖీలు తప్పవని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే నెల 12 నుంచే ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై సీఎం సమీక్షించారు. ప్రజా సేవ పథకాల అమలు, సంక్షేమ పథకాల పూర్తిస్థాయి సంతృప్తి ఇంకా కనిపించాలన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలించారు. పథకాలు, పౌరసేవలపై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీ ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే సేవల్లో ప్రజలకు పూర్తిస్థాయి సంతృప్తి ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. దీపం లబ్ధిదారులకు ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ఇచ్చే అంశంపై పరిశీలించాలన్నారు. డేటా అనలటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సీఎం మార్గనిర్దేశర చేశారు.

ఆర్టీసీ సేవల్లో ఇంకా మార్పులు రావాలని, నాణ్యత పెరగాలన్నారు సీఎం చంద్రబాబు సూచించారు. దీపం పథకంలో ఇచ్చే మూడు సిలిండర్ల సబ్సిడీ ఒకేసారి జమ చేస్తామన్నారు. ప్రభుత్వ సేవల్లో డేటా కీలకం అని సీఎం అధికారులతో అన్నారు. 'జూన్ 12 తర్వాత ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు జరగొచ్చు. ప్రజలకు అందించే సేవల్లో పూర్తిస్థాయి సంతృప్తి రావాల్సిందే. ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపడాలి. దీపం లబ్ధిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము జత అవుతుంది. డాటా అనలిటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. రేషన్ పంపిణీ నాణ్యతపై ప్రజల సంతృప్తి పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. కొన్ని సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయిలో సంతృప్తి కనిపించాలి. ఆర్టీసీ టాయిలెట్స్, తాగునీటి నిర్వహణ విషయంలో అసంతృప్తి వస్తోంది. త్వరలో డ్వాక్రా మహిళలకు తడి చెత్త నిర్వహణ బాధ్యత, కంపోస్టు తయారీ అప్పగిస్తాం. ప్రభుత్వ సేవల్లో డేటా కీలకం' అని ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సీఎం చంద్రబాబు అన్నారు.

# జివిఎంసిలో తగిన సంఖ్యా బలం ఉంది

**డిప్యూటి మేయర్ ఎన్నిక వాయిదాకు కారణం వేరు**
**ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**
**ఎన్నిక వాయిదాపై ఆరా తీసిన నారా లోకేశ్**



**విశాఖపట్నం:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో తమకు కావాల్సినంత సంఖ్య బలం ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సోమవారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు.. డిప్యూటీ- మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం కావడానికి ఒక కారణం ఉందన్నారు. గత రాత్రి 11.00 గంటలకు ఆ పదవి జనసేన పార్టీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ పదవి కోసం టీడీపీలో ఆశావాహులున్న మాట వాస్తవమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక ఈ ఎన్నిక వాయిదా పడడానికి కోఆర్డినేషన్ సమస్య కూడా ఒక కారణమన్నారు. అందుకే ఈ ఇబ్బంది వచ్చిందని ఆయన తెలిపారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా వస్తారని తాము ధీమాతో ఉన్నామన్నారు. దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మరోవైపు.. విశాఖపట్నంలో జరగాల్సిన డిప్యూటీ- మేయర్ ఎన్నిక వాయిదా పడడం.. అందుకు పార్టీ కార్పొరేటర్లు గైర్హాజరు కారణం కావడంపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. ఈ ఎన్నికకు గైర్హాజరైన వారికి నోటీ-సులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆదేశించారు. కొందరిపై చర్యలకు వెనకాడ వద్దని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి ఆయన కీలక సూచన చేశారు.

మరోసారి ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విశాఖపట్నం డిప్యూటీ- మేయర్ ఎన్నిక ఈ రోజు జరగాల్సి ఉంది. కానీ కౌన్సిల్‌లో సభ్యులు మొత్తం 74 మంది ఉంటే..

54 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ డిప్యూటీ- మేయర్ ఎన్నికకు 56 మంది సభ్యులు అవసరమవుతారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికను మంగళవారం నిర్వహించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంకోవైపు ఈ డిప్యూటీ- మేయర్ ఎన్నికకు కౌన్సిల్ సభ్యులంతా హాజరు కావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

## సమస్యల పరిష్కారం కోసం వెళితే అరెస్టులా



హైదరాబాద్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాగర్‌కర్నూలు పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డిని కలిసే ప్రయత్నం చేసిన చెంచు సోదరులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇదేనా ప్రజాస్వామ్యం, ఇదేనా మీ సోకాల్డ్ ప్రజాపాలన అని నిలదీశారు. నల్లమల అడవుల నుంచి వచ్చానని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. అడవి బిడ్డల సంక్షేమం పట్ల మీకు ఉన్న ప్రేమ ఇదేనా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తమ సంక్షేమం కోసం ఐటీ-డీఏ పీవోగా ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారిని నియమించాలని వారు కోరడం తప్పా అని నిలదీశారు. గత బీఆర్‌ఎస్ పాలనలో ఇచ్చిన పోడుపట్టా భూముల్లో సాగు చేసుకోనివ్వడం లేదనే విషయాన్ని మీకు తెలపాలని రావడమే వారు చేసిన తప్పా అని అడిగారు. తమ ఆరాధ్య దైవాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తమ బాగు కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేయడం వారి తప్పా అని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన చెంచు ప్రతినిధులు మల్లికార్జున్, పద్మ గురువయ్యతోపాటు- అమ్రాబాద్ పోలీసు స్టేషన్ లో నిర్బంధించిన చెంచులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## స్లీపర్ సెల్స్‌పై దృష్టి పెట్టండి..

### సీఎస్, డీజీపీకి పవన్‌కల్యాణ్ లేఖ

అమరావతి: రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఆయన లేఖ రాశారు. రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్‌పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. దేశ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా అంతర్గత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



2లో..

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ**
**గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు**
**రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు**
**ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం**
**నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్**

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు- గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.



2లో..

## ఆశ్రయమివ్వడానికి... భారత్ ధర్మసత్రం కాదు

**శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం**



2లో..

## ఉపరితల ఆవర్తన ప్రభావం

**తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు**



2లో..

# కాళేశ్వరంలో కొనసాగుతున్న పుష్కరాలు

**పుణ్యస్నానాల కోసం**
**తరలి వస్తున్న భక్తులు**

కాళేశ్వరం: కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు కొనసాగుతున్నాయి. ఐదోరోజు సోమవారం కూడా భక్తులు పుణ్యస్నానాలకు తరలి వచ్చారు. సోమవారం కావడంతో కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగో రోజైన ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ పుష్కరిణి ఐదురోజులుగా జనంతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు- ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు పరవశించారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామివార్లను దర్శించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు సరస్వతి తీరం వెంట సైకత లింగాలు ఏర్పాటు- చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చీర, సారె సమర్పించి నదిలో దీపాలు వదిలారు. ముత్తయిదువులకు వాయినాలిచ్చి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం సమయంలో నదీతీరాన సరస్వతి విగ్రహం ముందు నిర్వహించిన మహాహారతి క్రతువును చూసి భక్తులు పరవశించిపోయారు. ఆదివారం పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి పుష్కరస్నానం చేసి ఆలయ దర్శనం చేసుకున్నారు. పుష్కర స్నానాలు చేసిన భక్తులు శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి సన్నిధానానికి చేరుకున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

అమ్రాబాద్: నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు..



రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి

స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రయమివ్వడానికి...భారత్ ధర్మసత్రం కాదు

న్యూఢిల్లీ: ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంతో సంబంధాలున్నాయనే అనుమానంతో 2015లో పిటిషనర్‌ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్‌పై న్యాయ మూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో స్థిరపడ్డారని, ఇప్పటికి తాను మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ ప్రక్రియ మొదలు కాలేదని చెప్పారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని శ్రీలంక వాసి పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.

# ఉపరితల ఆవర్తన ప్రభావం

**హైదరాబాద్:** మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి.

బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

# పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా

న్యూఢిలీ: పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్న పలువురు భారతీయుల్ని అధికారులు గుర్తించి ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికే హర్యానా, పంజాబ్, యూపీలో దాదాపు ఎనిమిది మంది గుఢచారులను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టయిన వారిలో విద్యార్థి, యూట్యూబర్, వ్యాపారవేత్త, గార్డ్ తదితరులు ఉన్నారు. తాజాగా మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. హర్యానా లోని నుహ్‌లో ఓ అనుమానితుడిని అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుడు మేవాట్ జిల్లా టౌరు తహసీల్‌లోని కంగర్కా గ్రామానికి చెందిన మహ్మద్ తారీఫ్‌గా గుర్తించారు. అతడు పాక్ ఏజెంట్లకు భారత సమాచారాన్ని చేరవేస్తున్నట్లు గుర్తించారు. కాగా, నుహ్‌లో ఇప్పటికే ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రజక గ్రామానికి చెందని అర్మాన్‌ను గూఢచర్యం ఆరోపణలపై రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్నారన్న ఆరోపణలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా మొత్తం ఎనిమిది మంది అనుమానితుల్ని అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారిలో గజాలా (పంజాబ్), యాసీన్ మొహమ్మద్, నోమాన్ ఇలాహి (యుపీ), 26 ఏళ్ల అర్మాన్ (నుహ్), 25 ఏళ్ల దేవేంద్ర సింగ్ ధిల్లాన్ (కైతాల్), మహమ్మద్ ముర్తజా అలీ (జలంధర్), జ్యోతి మల్హోత్రా (హర్యానా యూట్యూబర్), షహజాద్ (యుపీ మొరాదాబాద్) ఉన్నారు. తాజా అరెస్ట్‌తో తొమ్మిది మంది గూఢచారులను అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు అయ్యింది. వీరంతా పాక్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ కోసం పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు-..తమ స్వార్థం కోసం తల్లిలాంటి దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్లు వీరంతా అని చెప్పుకోవాలి. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో మొదలుపెడితే.. ఇప్పటి వరకు పాక్ కోసం పని చేస్తున్నట్లు- భావిస్తున్న 11 మంది గూఢాచారులు బయటపడ్డారు. భారత్, పాక్ యుద్ధం తర్వాత పోలీసులు, నిఘా వర్గాలు, ఇతర అధికారుల చేతికి వీరు చిక్కారు. వీరంతా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావటం గమనార్హం. ఆ 11 మంది గురించిన వివరాల్లోకి వెళితే.. జ్యోతి మల్హోత్రాది హర్యానాలోని హిసర్. 33 ఏళ్ళ జ్యోతికి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెలింగ్ వీడియోలు చేస్తూ ఉంటుంది. యూట్యూబ్‌లో ట్రావెల్ విత్ జో పేరిట ఛానల్ ఉంది. ఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో పాకిస్తాన్ కోసం గూఢాచారిగా పని చేయటం మొదలెట్టింది. పంజాబ్‌లోని మస్తేఘర్‌కు చెందిన దేవేంద్ర సింగ్ దిల్వాన్ పాటియాల లోని ఖల్స కాలేజీలో ఎంఏ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. కొన్నేళ్ల క్రితం ఇతడికి పాకిస్తాన్ ఇంటెలిజెన్స్, ఐఎస్ఐలతో పరిచయం అయింది. అప్పటినుంచి భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. మే 12వ తేదీన తన ఫేస్‌బుక్ ఖాతాలో పిస్టోళ్లు, గన్నుల ఫొటోలు పెట్టి అరెస్ట్ అయ్యాడు. పోలీసుల విచారణలో పాకిస్తాన్ కోసం పని చేసినట్లు- ఒప్పుకున్నాడు. తారిఖ్‌ది హర్యానాలోని కంగర్కా గ్రామం. పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న కారణంతో హర్యానా పోలీసులు, కేంద్ర నిఘా వర్గాలు సంయుక్తంగా కలిసి అతడ్ని అదుపులోకి తీసుకున్నాయి. 23 ఏళ్ల అర్మన్ భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో భారత దేశానికి సంబంధించిన విషయాలను పాకిస్తాన్‌కు చేరవేశాడు. హర్యానాలోని నోహ్‌లో ఇతడ్ని అరెస్ట్ చేశారు. 24 ఏళ్ల నౌమన్ ఇల్లహిది ఉత్తర ప్రదేశ్‌లోని కైరానా. నౌమన్ హర్యానాలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఇతడు పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధం పెట్టు-కున్నాడు. పాకిస్తాన్‌కు సమాచారం అందించిన ప్రతీసారి డబ్బులు వచ్చేవి. అవి అతడి బావ మరిది అకౌంట్‌లో పడేవి. ఉత్తర ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన షహజాద్ పాకిస్తాన్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో వస్తువుల్ని అక్రమ రావాణా చేస్తుంటాడు. పాకిస్తాన్ ఐఎస్ఐ ఏజెన్సీతో సంబంధం పెట్టుకున్నాడు. నిన్న కూడా దేశానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేశాడు. దీంతో ఉత్తర ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అతడ్ని అరెస్ట్ చేసింది. మహ్మద్ ముర్తాజా అలీ పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐతో కలిసి పని చేస్తున్నాడు. పాకిస్తాన్ కోసం పని చేయటం కోసం ఏకంగా ఓ మొబైల్ యాప్‌ను తయారు చేశాడు. గుజరాత్ పోలీసులు ఇతడ్ని అరెస్ట్ చేశారు.



# విజయనగరంలో ఉగ్రమూలాల కేసు విచారణ

**నిందితులు ఇద్దరినీ కస్టడీకి కోరుతున్న పోలీసులు**

అమరావతి: విజయనగరంలో ఉగ్రమూలాల కేసు విచారణలో పోలీసులు జోరు పెంచారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న సిరాజ్, సమీర్ కస్టడీ కోసం కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఇద్దరినీ కస్టడీకి ఇస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. నిందితులకు నిధులు ఎవరు సమకూర్చారన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన సూత్రధారుల గుర్తింపు కోసం దర్యాప్తు ప్రారంభించారు.ఇద్దరికీ సౌదీ అరేబియా నుంచి ఐసిస్ మాడ్యుల్ ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. గతంలో రంపచోడవరం అటవీ ప్రాంతంలో వీరు బాంబు పనితీరుపై రిహార్సల్స్ చేసినట్లు- గుర్తించారు. గత 6 నెలల్లో సిరాజ్ 3 సార్లు సౌదీ వెళ్లినట్లు పోలీసులకు వివరాలు అందాయి. అందిన సమాచారాలపై నిర్ధరణకు సిరాజ్, సమీర్‌ను పోలీసులు కస్టడీకి కోరనున్నారు. మరోవైపు విజయనగరంలో ఉగ్రమూలాల కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఈ కేసులో నిందితులు సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించినట్లు- సమాచారం. సమీర్, సిరాజ్ కలిసి అల్‌హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థను స్థాపించారు. ఆరుగురు వ్యక్తులు ఇన్‌స్టా గ్రూప్ క్రియేట్ చేసుకోగా.. ఇందులో సిరాజ్, సమీర్‌తో పాటు- కర్ణాటక, మహారాష్ట్ర యువకులు ఉన్నారని గుర్తించారు. ఈ ఆరుగురి ముఠా 3 రోజుల పాటు- హైదరాబాద్‌లో కలిసే ఉంది. ఐసిస్ హ్యాండ్లర్ సౌదీ నుంచి ఇచ్చే ఆదేశాల అమలుపై వీరు చర్చించారు. సమీర్, సిరాజ్ పేలుడు పదార్థాలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టారు. యూట్యూబ్‌లో పేలుడు పదార్థాల తయారీ విధానం చూశారు. బాంబులు తయారు చేయాలని ఇద్దరికి సౌదీ నుంచి ఆదేశాలు రాగా..

మిగతా నలుగురికి బాంబులు పెట్టే టార్గెట్లు- గుర్తించాలని ఆదేశాలు వచ్చాయి. మరోవైపు అరెస్టు సమయంలో సిరాజ్ వద్ద భారీగా పేలుడు పదార్థాలు లభించాయి. ఈ కేసు విషయంలో ఎన్ఐఏ అధికారులు విజయనగరం టూటౌన్ స్టేషన్‌కు వెళ్లారు. కేసుకు సంబంధించిన విషయాలపై అక్కడి పోలీసులతో ఎన్ఐఏ అధికారులు మాట్లాడారు. మరోవైపు సమీర్ కాంటాక్టులపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై ముదే సమాచారం

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల పాక్ అప్రమత్తం అయ్యిందని కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలను భారత విదేశాంగ శాఖ కొట్టిపడేసింది. ఇది దుష్ప్రచారమని పేర్కొంది. ఇలాంటి వాటితో భారత్ పరువును ప్రతిష్టకు భంగం వాటిల్లగలదని తెలిపింది.

ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చామని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపినట్లు పేర్కొంది. కానీ దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు- కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుందని తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం జైశంకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పింది. భాజపా రాహుల్ వ్యాఖ్యలను తప్పుబట్టింది. రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటు-వంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ.. మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చేసిన ప్రకటనను ఆ పార్టీ ఉటంకించింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు- పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా.. భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం చెప్పినట్లు- లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నట్లు- భాజపా తెలిపింది. జైశంకర్ విదేశాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆయనపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడింది. పీఐబీ సైతం కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి ఈ ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో పేర్కొంది.

రాహుల్ గాంధీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని..

పాక్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు- జైశంకర్ పేర్కొన్నారని అన్నారు.

# యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు

న్యూఢిల్లీ: గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్ల తో పంచుకున్నట్లు భావిస్తున్నారు. దీనిపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు- తెలిసింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి దాదాపు మూడు నెలల ముందు ఆమె తరచూ జమ్ము కశ్మీర్‌లో పర్యటించినట్లు- కూడా అధికారులు గుర్తించారు. ఒకసారి చైనాకు కూడా వెళ్లొచ్చినట్లు- తేలింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు- అధికారులు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు- గుర్తించారు.ట్రావెల్ వ్లాగర్ జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు- గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు- అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు- కూడా తేలింది. అతడితో ఆమె అంతర్జాతీయ ట్రిప్‌కు కూడా వెళ్లింది.



# కల్తీ మద్యం కేసులో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

**అమరావతి:** జంగారెడ్డి గూడెం కల్తీ మద్యం కేసులో ఏపీ ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 2022 మార్చిలో కల్తీ మద్యం కారణంగా చోటు- చేసుకున్న మరణాలపై లోతుగా దర్యాప్తు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం ముగ్గురు అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందానికి ఏలూరు ఎస్పీ కిశోర్ నేతృత్వం వహించగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ వేణు ప్రభుకుమార్, కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్‌వోడీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు సభ్యులుగా ఉంటారు. కల్తీ మద్యం కారణంగా చోటు- చేసుకున్న మరణాలకు సంబంధించి జంగారెడ్డి గూడెం పోలీస్‌స్టేషన్‌లో నాలుగు వేర్వేరు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల పరిస్థితిపైనా అధ్యయనం చేయాలని టాస్క్‌ఫోర్స్‌కు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరణాలపై లోతుగా అధ్యయనం చేసి, బాధ్యులెవరో గుర్తించాలని, సాంకేతికపరమైన సిఫార్సులు కూడా చేయాలని ఆదేశించింది. కల్తీ మద్యం కారణంగా దాదాపు 22 మంది అప్పట్లో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# సిద్దిపేట ఖాదరపురకు చెందిన అయిదుగురు కుటుంబ సభ్యులు

**శనివారం ఉదయం నుండి కనిపించడం లేదు ఆలాగే ఫోన్ లు ఇంట్లో వదిలేసి వెళ్లినారు.?**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఊరికి వెళ్లారు అనుకుని బంధువులు తెలిసినవారు 2 రోజులు వెతికి సోమవారం దరఖాస్తు ఇచ్చినారు. బాలకిషన్ అప్పులు ఉన్నాయని ఆలాగే తనకి ఇచ్చే వారు ఇవ్వకపోవడంతో తను ఇచ్చే వాళ్ళకి వడ్డీ కట్టలేక ఇంట్లో నుండి వెళ్లిపోతున్నట్లు లెటర్ వ్రాసి వెళ్లినారని, ఫిర్యాది వీరబత్తిని సంతోష్ కుమార్ నివాసం ఖాదర్ పుర, సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. కేసు పరిశోధనలో భాగంగా సిద్దిపేట ఏసిపి మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, హుటా హుటిన సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టడం జరిగింది. ఇంటి నుండి వెళ్లిపోయిన వారి ఆచూకీ గురించి ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు అన్ని కోణాలలో పరిశోధన చేయడం జరుగుతుందని ఎసిపి మధు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి నుండి కనబడకుండా వెళ్లిపోయిన వారి వివరాలు:వీరబత్తిని బాలకిషన్ కులం పద్మశాలి,వీరబత్తిని వరలక్ష్మి భర్త బాలకిషన్, వీరబత్తిని శ్రావణ్ కుమార్ వీరబత్తిని కావ్య,వీరబత్తిని శిరీష,అందరి నివాసం 12-3-100/10, ఖాదర్ పుర, సిద్దిపేట పట్టణం.

# గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే మా ధ్యేయం:

**నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, ఉదయం**



ఇందిర సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా రైతులకు సోలార్ పంప్ సెట్లు ఉచితంగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 5.7.5 హెచ్ పి పంపుసెట్లు ఇస్తామన్నారు. అచ్చంపేటను మోడల్ నియోజకవర్గంగా మారుస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

నాగర్ కర్నూల్ పర్యటనలో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమ్రాబాద్ మండలంలోని మాచారం లో ఈ మేరకు ఆయన ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహా పాల్గొన్నారు.

తెలంగాణలో అటవీ హక్కుల చట్టం కింద 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూములకు పోడు పట్టాలు మంజూరైన నేప థ్యంలో బీడు వారుతున్న పోడు భూములకు జలకళను తెచ్చేందుకే సర్కార్ ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ప్రవేశ పెట్టింది. రాబోయే ఐదేళ్లలో 2.10 లక్షల ఎకరాల పోడు భూముల్లో సాగుకు వంద శాతం సబ్సిడీతో సోలార్ పంప్ సెట్లను అందజేయనున్నారు. ఈ పథకాన్ని అమలు చేయడం ద్వారా గిరిజన రైతులు ఆర్థికంగా బలంగా చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా విద్యుత్ సౌకర్యం లేని 6 లక్షల ఎకరాలకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం వర్తించనుంది. గిరిజన రైతుకు 2 ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉంటే సింగిల్ యూనిట్, అంతకు తక్కువగా ఉంటే, సమీప రైతులను కలిపి బోర్‌వెల్ యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేయనున్నారు.

ఇందిర సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభోత్సవం సందర్భంగా గిరిజన రైతులతో నిర్వహించిన ముఖా ముఖిలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

వ్యవ సాయం కోసం సౌర విద్యుత్ ఏర్పాటు చేశామని అన్నారు.

అదేవిధంగా అదనంగా వచ్చే సోలార్ విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్మాలని ఆయన సూచించారు. గిరిజన రైతులు ఒకే పంట మీద ఆధారపడొద్దని, వివిధ రకాల పంటలను సాగు చేయాలన్నారు. అప్పుడే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

సోలార్ పంపు సెట్ల ఏర్పాటులో భాగంగా అర్హులైన ప్రతి రైతుకు పంపు సెట్లు ఇస్తామన్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఇన్నాళ్లు విద్యుత్ కనెక్షన్లు తీసుకునేందుకు విద్యుత్ శాఖతో గిరిజన రైతులకు తీవ్ర ఇబ్బందులు ఉండేవని, ఇకనుంచి ఎవరికీ ఇటువంటి ఇబ్బందులు ఉండవు అన్నారు.

# కర్నూలు జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



సోమవారం:-ఎమ్మిగనూరులో జరిగిన కర్నూల్ జిల్లా వాల్మీకి ఉద్యోగుల సమావేశం లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం పై చర్చ జరిగిందిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వాల్మీకి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ వారు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదిగేలా చూడడం మరియు వాల్మీకి జాతి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి వారు అభివృద్ధి వైపు నడిచేలా చూడడం అనే లక్ష్యాలతో కర్నూలు జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. అందుకోసం నూతన కార్యవర్గాన్నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా కర్నూల్ కు చెందిన టి బాల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉద్యోగి అధ్యక్షుడిగా కర్నూల్ కి చెందిన బి మల్లన్న, ఏడి వెటర్నరీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శిగా ఆదోనికి చెందిన బి సుధాకర్ బాబు, ఉపాధ్యాయుడు కోశాధికారిగా కోసిగి కి చెందిన ఎస్ వెంకటరెడ్డి,ఉపాధ్యాయుడు మరియు ఇతర సలహాదారులు, ఉపాధ్యక్షులు, అదనపు కార్యదర్శులు, కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగ సంఘ గౌరవ సలహాదారుడు వెంకన్న, ఉపాధ్యక్షుడు హుసేని మరియు ఇతర నాయకులు పులుసు నారాయణ, తిమ్మారెడ్డి, లక్ష్మీనారాయణ,, రఘునాథ్, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరం

**పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని**

**జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 69 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టులో కాలువ నిర్మాణ నిమిత్తం భూములు సేకరిస్తున్న అధికారులు:

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**







హుస్నాబాద్ రెవిన్యూ డివిజనల్ పరిధిలోని గౌరవెల్లి ప్రాజెక్టులో ఎడమ కాలువనిర్మాణం నిమిత్తం భూములు సేకరిస్తున్న కొహెడ మండలం లోని నారాయణపూర్,నకిరే కొమ్ముల వింజపల్లి మరియు సముద్రాల గ్రామాల రైతులకు కాలువలో పోతున్న విస్తీర్ణము మరియు పేర్లు గాని ఏమైనా, స్ట్రక్చర్స్ అనగా నివాస గృహములు గాని పైప్ లైన్లు గాని పశువుల కొట్టాలు చెట్లు గాని ఏమైనా మిస్ అయిన తెలుపగలరని, నోటీసులు ఇచ్చి అవార్డు ఎంక్వేరీ, మీటింగ్ నాలుగు గ్రామాల రైతులకు అవగాహన కల్పించారు.

ఇట్టి కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వి.రామ్మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ప్రతి రైతుకు అవగాహన కల్పిస్తూ ఇట్టి కెనాల్ కాలువల్ల రాబోవు రోజులలో ఇట్టి కెనాల్ తో ప్రజలకు చాలా లాభం జరుగును అని అన్నారు.


ఇట్టి కెనాల్ కాల్వ వల్ల రైతులకు జరుగు నష్టం పైన మీకు ఉన్న అభ్యంతరంలో పైన తెలుపగలరని అన్నారు. అట్టి వివరముల పైన రెవిన్యూ డివిజనల్ అధికారి క్లుప్తంగా వివరించినారు, ఇట్టి కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డిఈ రేష్మ , ఏఈఈ శ్రీనాథ్, డిప్యూటీ తహసిల్దార్ అరవింద్, కొహెడ మండల సీనియర్ సహాయకులు ఆకుల రాములు, మండల గిర్దవార్ బూడిద ఎల్లయ్య, రెవెన్యూ సిబ్బంది మరియు నాలుగు గ్రామాల రైతులు హాజరైనారు.

వారి వారి అభ్యంతరాలను మరియు వారి యొక్క అనుమానాలను నిర్వర్తి చేసుకొని వెళ్ళినారు.

# నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రేసులో టిడిపి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు...???

**కొలిమిగుండ్ల, మే 19, (ఉదయం న్యూస్):**





2026వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లో నియోజ కవర్గాల పునర్విభజన జరిగితే నంద్యాల జిల్లాలో కోయిలకుంట్ల నియోజకవర్గం గా నూతన నియోజకవర్గం ఏర్పాటు అవుతుందని కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాలలో విస్తృతంగా ప్రజల్లో చర్చ జరుగుతున్నది. అందరూ అనుకున్నట్లుగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే కోయలకుంట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా పలువురు ఆశావాహులు ఇప్పటినుండి తమ వ్యూహాలకు పదును పెట్టి నిత్యం ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని కొందరు నాయకులు తహతహలాడుతున్నారు. కొలిమిగుండ్ల మండలం గోరుమానుపల్లె గ్రామానికి చెందిన మూలే రామేశ్వర్ రెడ్డి, గత 30 సంవత్సరాల నుండి రాజకీయాలలో ఉంటూ తమదైన స్టైల్ లో సభలలో ప్రసంగాలను వినిపిస్తూ ఉంటారు. ఎర్రబోతుల వెంకటరెడ్డి వర్గీయుడుగా రామేశ్వర్ రెడ్డి ఉంటూ మొదటిసారిగా గోరుమానుపల్లె గ్రామ సర్పంచ్ గా రామేశ్వర్ రెడ్డి పనిచేశారు. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి అనుచరుడిగా రామేశ్వర్ రెడ్డి పనిచేశారు. ప్రస్తుతం గత 13 సంవత్సరాల నుండి మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి అనుచరుడుగా ఉంటూ అంచెలంచెలుగా రాజకీయంగా ఎదుగుతూ ప్రస్తుతం కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడిగా మూలే రామేశ్వర్ రెడ్డి పనిచేస్తున్నారు. ఈయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండదండలు మరియు ప్రస్తుత మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అండదండలు పుష్కలంగా ఉన్నాయి. మూలె రామేశ్వర్ రెడ్డి ఆర్థికంగా బలమైన నేత అని నియోజకవర్గం అంతా చర్చించుకుంటున్నారు. ఈనెల 19న అంటే సోమవారం నాడు కోయిలకుంట్ల పట్టణంలో జరిగిన మినీ మహానాడు సభలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని టిడిపి కార్యకర్తల మధ్యన వారిని మూలె రామేశ్వర్ రెడ్డి పొగడ్తలతో ముంచేత్తారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాలు పునర్విభజన జరిగితే కోవెలకుంట్ల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూలే రామేశ్వర్ రెడ్డి పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు కోవెలకుంట్ల, సంజామల, అవుకు, కొలిమిగుండ్ల మండలాలలో ఉన్న ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మూలే రామేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కోయిలకుంట్ల టిడిపి ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించాలని చర్చించినట్లు నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. కోయిలకుంట్ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూలే రామేశ్వర్ రెడ్డి రేసులో ఉంటాడని నాలుగు మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు. కోవెలకుంట్ల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి కోడలు చల్లా శ్రీలక్ష్మి రేసులో ఉన్నట్లు నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. చల్లా శ్రీలక్ష్మి ప్రస్తుతం అవుకు మండల జడ్పిటిసి సభ్యురాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నది. చల్లా శ్రీలక్ష్మికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అండదండలు ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాలలో చల్లా శ్రీలక్ష్మి నిత్యం ప్రజల్లో తిరుగుతూ నన్ను ఆశీర్వదించాలని ఆమె ఇప్పటినుండి ప్రజలను కోరుతూ ఉండడంతో వైసీపీ తరపున కోయిలకుంట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లా శ్రీలక్ష్మి రేసులో ఉన్నట్లు ప్రజలు విపరీతంగా చర్చించుకుంటున్నారు. చల్లా శ్రీలక్ష్మి నిత్యం ప్రజల్లోకి వెళుతూ తన మామ చల్లా రామకృష్ణారెడ్డి, తన భర్త చల్లా భగీరథ రెడ్డి పేరు చెప్పుకొని ప్రజల్లోకి దూసుకెళుతున్నది. ఎక్కడ శుభకార్యం జరిగిన చల్లా శ్రీలక్ష్మి అక్కడ ప్రత్యక్షమై నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రజలతో మమేకమవుతున్నది. కోయిలకుంట్ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో మూలే రామేశ్వర్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో చల్లా శ్రీలక్ష్మి పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు విపరీతంగా చర్చించుకుంటున్నారు. ఎవరు ఏ పార్టీ తరపున పోటీ చేస్తారో చూడాలంటే ఖచ్చితంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితేనే వీరు పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నాలుగు మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరు ఏ పార్టీ తరపున పోటీ చేస్తారో చూడాలంటే 2026 చివరి వరకు వేచి చూడాల్సిందేనని ప్రజలు అంటున్నారు.

# గుత్తి వారి నిశ్చితార్థ వేడుకల్లో బైరెడ్డి,దారపనేని

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజ, శ్రీమతి బుజ్జమ్మ దంపతుల కుమార్తె దివ్య, నెల్లూరు జిల్లా వింజమూరు వాస్తవ్యులు జలగం వెంకటరత్నం, శ్రీమతి దొరసాని దంపతుల కుమారుడు చిరంజీవి వెంకట నరేంద్ర ల నిశ్చితార్థం వేడుకలు నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం నిర్మాణ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. గుత్తి అనిల్ ,లక్ష్మి యశస్విని దంపతులు, తిరుమల శెట్టి అశోక్, కల్పన దంపతులు,కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఊస మధుసూదన్ రావు, నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, దరిశి రాము, సుబ్రహ్మణ్యం, ఓగూరి నరసింహారావు, గుత్తి వారి కుటుంబ సభ్యులు, జలగం వారి కుటుంబ సభ్యులు, పామూరు పట్టణంలోని ప్రముఖ జ్యువెలరీ షాప్ యజమానులు, తదితరులు భారీ సంఖ్యలో నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# అందుబాటులో లేని రేషన్ షాపులు

**అవస్థలు పడుతున్న ప్రజలు**

**31వ వార్డులో దూరంగా రేషన్ షాపులు**

**షేక్ జహంగీర్**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆరోపణ**

**ఉదయం న్యూస్ వనపర్తి.**





వనపర్తి పట్టణ మున్సిపాలిటీ లోని 31 వార్డులో ప్రజలకు అందుబాటులో రేషన్ షాపులు లేకపోవడం మూలంగా ప్రతినెల రేషన్ సరుకులు తీసుకోవడానికి వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులు ప్రమాదవశాత్తు దూరం వెళ్లలేక కిందపడిపోతున్నారని షేక్ జహంగీర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలం నుంచి మున్సిపాలిటీలోని 31 వ వార్డులో ఉండవలసిన 15 ,16 నెంబర్ గల రేషన్ షాపులు నివాస ప్రాంతాలకు దూరంగా అందుబాటులో లేకుండా ఉన్నాయని ఆయన అన్నారు. 31 వ వార్డు ప్రజలు జీవిస్తున్న అత్యధిక జనాభా కలిగిన ప్రాంతంలో 15 వ 16వ రేషన్ షాపులు కేటీఆర్ నగర్ లోని పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్నాయని అక్కడ 31 వ వార్డు ప్రజలు చాలా తక్కువ ఉన్నారని అత్యధికంగా 31 వ వార్డు ప్రజలు బసవన్న గడ్డ ప్రాంతంలో నివసిస్తున్నారని అందులో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు అత్యధికంగా ఉన్నారని ఈ విషయం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి దృష్టికి ఎన్నోసార్లు విన్నవించినా కూడా ఫలితం దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 31 వ వార్డు ఏరియా ప్రాంతం లో ఉండవలసిన రేషన్ షాపులు పక్కనే ఉన్న మరొక మున్సిపల్ వార్డుకు సమీపంలో ఉన్నాయని దానివల్ల 31 వార్డు ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. రేషన్ షాకుల కోసం వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులు దూరం వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోలేకపోతున్నారని కొంతమంది కిందపడి ప్రమాదాలకు గురైన సంఘటన కూడా ఉన్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి 31 వ వార్డు ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపును బసవన్నగడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని 15 లేదా 16 రేషన్ షాపులను ఏదైనా ఒక షాపును బసవన్న గడ్డ ప్రాంతంలో ఉండే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని షేక్ జహంగీర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ గార్కి విజ్ఞప్తి చేశారు.

ఉదయం న్యూస్

# రెండేళ్ల తర్వాత రైతుల పొలాలకు రాకపోకలు

రాయచోటి ,మే 19: (ఉదయం ప్రతినిధి)

ఎట్టకేలకు ఆ రైతుల కష్టం ఫలించింది రెండేళ్ల తరువాత కాయ కష్టం చేసుకునే రైతుల పొలాలకు రాకపోకలు ప్రారంభమయ్యాయి అన్నమయ్య జిల్లాలోని పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలంలోని పారపట్ల గ్రామంలోని కూర పల్లె గ్రామానికి చెందిన రైతుల పోరు బాట నెరవేరింది ప్రజల సమస్యలను అవగాహన చేసుకుని సమస్య మూలాలలోకి వెళ్లి వాటిని పరిష్కరించడానికి బాధ్యతగా కృషి చేసిన అధికారుల పట్ల కృతజ్ఞతతో పాటు ప్రభుత్వం పట్ల కూడా ప్రజలలో ఒక భరోసా, విశ్వాసం ఏర్పడుతుంది. ఇందుకు నిదర్శనంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చూపిన చొరవతో.. గ్రామంలో సంవత్సరాలుగా నెలకొన్న దారి సమస్యకు పరిష్కారం లభించినందుకు గ్రామస్తులందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..కలికిరి మండలం పారపట్ల గ్రామం కూరపల్లిలో 100 ఎకరాలకు తరతరాలుగా వెళ్లే పొలం దారిని గత రెండేళ్ల క్రితం కొద్దిమంది మూసేశారు. అప్పటినుంచి పొలానికి దారి విషయమై గ్రామంలోని కొన్ని విభేదాల కారణంగా సమస్య క్లిష్టమై పరిష్కారం కాకుండా ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో గ్రామస్తులు అర్జీ సమర్పించారు. అదేవిధంగా ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కూడా దారి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను అభ్యర్థించారు. రెవిన్యూ సదస్సుల పర్యవేక్షణలో భాగంగా గత డిసెంబర్లో కలికిరి మండలాన్ని కలెక్టరు సందర్శించిన సమయంలో గ్రామస్తులు తమ సమస్యను ఆయనకు విన్నవించారు. సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. రైతులు, గ్రామస్తులతో మాట్లాడి ఎవరికీ ఇబ్బంది లేకుండా సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని తాసిల్దారును కలెక్టర్ ఆదేశించారు. దీనిపై సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు ఆరా తీశారు. ఈ మేరకు



తాసిల్దార్ గ్రామంలో అందరినీ సమావేశపరిచి.సమస్యను అర్థమయ్యేలా వివరించి అందరికీ ఆమోదయోగ్యంగా దారిని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారానికి అత్యంత చొరవ చూపిన జిల్లా కలెక్టర్ ను సోమవారం రాయచోటి కలెక్టరేట్లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో సదరు గ్రామస్తులు కలిసి శాలువను బహుకరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ సదస్సుల వల్ల గ్రామంలో మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్లిష్టంగా మారిన ప్రజల సమస్యకు సామరస్య పరిష్కారం చూపడంలో చొరవ చూపిన కలికిరి మండల తాసిల్దారు మహేశ్వరి బాయ్ ని కూడా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జేసి ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, కూరపల్లి గ్రామస్తులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడి.వాటిని బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు.

ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులులి ఇలా ఉన్నాయి.లక్కిరెడ్డిపల్లి మండలం దిగువ రామాపురం గ్రామానికి చెందిన డి. లలితారాణి రేషన్ కార్డు నందు ఆన్లైన్ లో తన పేరు చూపిస్తున్నా కూడా రేషన్ ఇవ్వడం లేదని, పరిశీలించి

సమస్యను పరిష్కరించి రేషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. వీరబల్లి మండలం సోమవరం గ్రామం బోయపాటి వాండ్లపల్లెకు చెందిన పరిటాల ఆదెమ్మ తనకు వితంతు పింఛనును పునరుద్ధరించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. పీలేరు పట్టణానికి చెందిన సి. సలీమా, బిపిఎల్ కు చెందిన తమకు ఉన్న సొంత స్థలంలో ఇంటిని నిర్మించుకోవడానికి ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డి సి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారుడిని సమర్థిస్తారా సస్పెండ్ చేస్తారా

ఉదయం న్యూస్ వనపర్తి.



మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై KCR, KTRలు వెంటనే చర్యలు తీసుకోవాలి.

భూ కబ్జాలు నిజమేనని నిరూపించిన MLA మేఘారెడ్డి.విలేకరుల సమావేశంలో కబ్జాలకు సంబంధించిన ఆధారాలను వెల్లడించిన ఎమ్మెల్యే.భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా,మనోపాడు మండలం, సందూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బినామీల పేర్ల పై పై సర్వే నెంబర్ 57 లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూ ఖబ్జా నిజమేనని నిర్ధారణ కావడం తో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసు లు జారీ చేశారని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల కు ముందు సేవ్ వనపర్తి-చేంజ్ వనపర్తి నినాదం తో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు.తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి %దీ=ూ% నాయకులు ఎప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తి పై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం కు 22 2400 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి చుక్క నీరు అందలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న BRS నాయకులు తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి 2700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు.పదహారు నెలల తన పాలనలో వనపర్తి నియోజకవర్గానికి 1000 కోట్ల విలువ గల అభివృద్ధి పనుల లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించానని గుర్తు చేశారు.భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు 12 కోట్ల రూపాయలతో చెరువుల పునరుద్ధరణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నివేదికలను సిద్ధం చేస్తున్నామన్నారు. సీజన్లో రికార్డు స్థాయిలో 3 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారన్నారు.

కొనుగోలు కేంద్రాల నిర్వహణ రైతులపై మొసలి కన్నీరు చూపుతున్నారని ఎద్దేవా చేశారు.

# చనిపోయిన చిన్నారులకు లక్ష వంతున పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న శాసనసభ్యుడు త సుధాకర్ యాదవ్

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి



ఇటీవల ఇటీవల కాలంలో కడప జిల్లా బ్రహ్మం గారిమఠం మండలం మల్లేపల్లి కు చెందిన ఐదుగురు చిన్నారులు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో గల్లంతై మరణించిన విషయం తెలిసినదే

సోమవారం ఉదయం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మృతుల కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించి తెలుగుదేశం పార్టీ తరఫున మీ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు ఆ తర్వాత ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క లక్ష రూపాయలు వంతున బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనజరగడం పట్ల ఆ కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్పై శివప్రసాద్ హైవే రోడ్డు పనుల మేనేజర్ లైజర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ప్రొద్దుటూరు మిల్లు శ్రీను, కానాల మల్లికార్జునరెడ్డి బుడమాల పోలిరెడ్డి సాంబశివారెడ్డి పూజా శివ సుధాకర్ యాదవ్ సర్పంచ్ భర్త చిలమల నారాయణతో సహా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పుట్టు చీర కార్యక్రమానికి హాజరైన తూడి శారదారెడ్డి



ఉదయం న్యూస్ వనపర్తి.

వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ బాలరాజు కూతురు పుట్టు చీర కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి తూడి శారదారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

ఆడపిల్లల జీవితంలో కొన్ని ముఖ్యమైన రోజులు ఉంటాయని అలాంటి రోజులను తల్లిదండ్రులు వారి భవిష్యత్తులో గుర్తుండి పోయేటట్లుగా నిర్వహించుకోవడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె చిన్నారి కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగి సందడి చేశారు.

# ఎన్నికలకు ముందే గ్రామాలు బలపడాలి !

స్థానిక ఎన్నికలు ఇదిగో అదిగో అంటూ కాలం గడిపేస్తున్నారు. ఇప్పటికైతే ఎప్పుడు ఎన్నికలు జరుపు తారన్న గ్యారెంటీ లేదు. తమకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న ధోరణిలో తెలుగు వల్లభులు లెక్కలు వేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితుల కోసం చూస్తున్నారు. ఈ క్రమంలో వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో మంచి మెప్పు పొందేలా కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే ఎవరు అధికారంలోకి వచ్చినా స్థానిక సంస్థలను బలోపేతం చేసి, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించడం లేదు. గ్రామస్థాయిలో కూడా పెత్తనం తమ చేతుల్లో ఉండేలా చూస్తున్నారు. వారు విధించే పన్నులను, పనులను వీరే చేస్తున్నారు. దీంతో గ్రామాలు ఆర్థికంగా బలపడడం లేదు. పెత్తనం తమ గుప్పిట్లో పెట్టుకుని సర్పంచ్లను డమ్మీలుగా గామర్చారు. గత జగన్ ప్రభుత్వం ఎపిలో సర్పంచ్లకు సమాంతరంగా వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టారు. ఇప్పుడు తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామంటున్నారు. రాజీవ్ గాంధీ స్థానిక ప్రభుత్వాల బలోపేతం కోసం తీసుకుని వచ్చిన రాజ్యాంగ సవరణలను తుంగలో తొక్కుతున్నారు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్లను బాధ్యులను చేసేలా కార్యక్రమాలకురచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయి లో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇవ్వడం ద్వారా గ్రామాలను బలోపేతం చేయాలని కేంద్రం ఆలోచన చేసినా అందుకు పాలకులు సిద్ధంగా లేరు. వివిధ పథకాలతో చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకోవడం లేదు. గ్రామాలు చేయాల్సిన నిర్ణయాలను సచివాల స్థాయిలో తీసుకుంటున్నారు. ఎన్నికైన సర్పంచ్లను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయ కుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి.

# నిరంజన్ రెడ్డి గంజాయి మొక్క కాదు....గరీబోల్ల పెన్నిధి.

ఉదయం న్యూస్ వనపర్తి.



మేఘారెడ్డి నీ ఒళ్ళంతా విషమే.

మేఘారెడ్డి నమ్మకద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్.భూములన్నీ కబ్జా అన్నావు కొండను తవ్వి ఎలుకను పట్టావు.

నిరంజన్ రెడ్డి ఒక్క గుంట కబ్జా చేసినా రాజీనామాకు సిద్ధం.నీవు సిద్ధమా....

ఫిర్యాదు నీవే చేస్తావు తీర్పు నీవే ఇస్తావా మేఘారెడ్డి.అభివృద్ధి చేతకాక బురద చల్లుతున్నావు.ఆకాశం బద్దలైనట్లు బిల్డప్.

నిరాధార ఆరోపణలపై న్యాయ స్థానాలలో తేల్చుకుంటాం. కె. కృష్ణా నాయక్ మాజీ ఎం.పి.పి. మేఘారెడ్డి అవగాహన రాహిత్యం,అసహనంతో నిరంజన్ రెడ్డి మీద నిందారోపణలు చేస్తున్నారని మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్ నిరంజన్ రెడ్డి స్వగృహంలో జరిగిన పత్రికా సమావేశములో మాజీ మున్సిపల్ చైర్మన్ కర్రెస్వామి,మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తో కలసి దుయ్యబట్టారు.

ఈ సందర్భంగా కృష్ణా నాయక్ మాట్లాడుతూ మేఘారెడ్డి 8ఏండ్ల క్రితం నీ చరిత్ర ఏందో ప్రజలకు తెలుసు అని నిరంజన్ రెడ్డి కాళ్ళు మొక్కి తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ అర్హత సంపాదించి కోట్లు సంపాదించుకొని అన్నం పెట్టిన ఇంటికి సున్నం పెట్టిన చరిత్ర నీది.

ఎన్నికల ముందు నిరంజన్ రెడ్డి మీద లేనిపోని ఆరోపణలు చేసి 90మందితో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసి ఏం.ఎల్.ఏ గా గెలిచావు.

బి.జె.పి ఎం.పి రఘునందన్ రావు,తొలివెలుగు రఘుతో కుమ్మకై 100ఎకరాలు కబ్జా చేశాడు నిరూపిస్తానని చెప్పిన నీవు ఆమాటకు కట్టుబడి ఉండకుండా తగుదునమ్మా అంటూ 2.19గుంటలు కబ్జా అయిందని అనడానికి సిగ్గుఉండాలి అని అన్నారు. కబ్జా కాదు సర్దుబాటు. చుండూరు శివారులో నిరంజన్ రెడ్డి గారి పేరిట కేవలం 16ఎకరాలు మాత్రమే ఉంది మిగతా 74ఎకరాలు బంధువుల పేరిట ఉంది. మొత్తానికి మొత్తం కబ్జా అని వ్యక్తిగత కక్ష్యతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులపై ఒత్తిడి తెచ్చి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ కు ఫిర్యాదు చేసినావు. అధికారులు తేల్చింది వాళ్ళ కూతురు ప్రత్యూష 32గుంటలు బంధువు శేషిదర్ రెడ్డి,పావని భూమిలో చెరో 32గుంటలు ప్రభుత్వ భూమి మొత్తం 2.19గుంటలు ఉందని తేల్చారు. ఇక్కడ నిరంజన్ రెడ్డి కబ్జా ఎక్కడుందో చెప్పాలని కృష్ణా నాయక్ డిమాండ్ చేశారు. సంస్కారహీనంగా ఇక్కడ లేని కుటుంబ సభ్యులపై ఆరోపణ చేయడం నీకే దక్కింది.ఈ ఆరోపణలకు తగిన సమయంలో సమాధానం చెబుతారు. మేఘారెడ్డి మీరు అవగాహనతో మాట్లాడండి సర్వే చట్టాల ప్రకారం కొన్న భూమిలో 5శాతం ఎక్కువ తక్కువలు సర్దుబాటు ఉంటుందని సర్వే నిపుణులు చెబుతారు. సర్దుబాటు భూమిని కబ్జాగా చిత్రీకరించడం నీ అవగాహన రాహిత్యానికి నిదర్శనం. ప్రభుత్వం,అధికారం మీది అని లేనిపోని ఆరోపణలు చేస్తే న్యాయపరంగా నీ మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బి.ఆర్ ఎస్ ప్రభుత్వ హయాములో బుద్ధారం రైట్ కెనాల్ పనులలో నీవు చేసిన అవినీతి నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. గత ప్రభుత్వంలో పది రూపాయల పని చేసి 100రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన నీ అవినీతి గురించి న్యాయ విచారణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొంత అన్నదమ్ములకు ద్రోహం చేస్తే 10సంవత్సరాలు మాట్లాడకుంటే నిరంజన్ రెడ్డి పెద్ద దిక్కుగా రాజీ చేసి కోట్ల రూపాయల కాంటాక్ట్ ఇప్పించిన సంగతి మరిచిపోయారా. నీవు సొంతంగా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేక అక్కసుతో ఇతరుల మీద బురద చల్లితే ప్రజలే బుద్ధి చెబుతారని కృష్ణా నాయక్ హెచ్చరించారు.

పెబ్బేరు సంత స్థలం హరి హోరదులు ఏకమైన సాధిస్తాం అన్న హామీ ఎక్కడ పోయింది.కర్రెస్వామిమాజీ మున్సిపల్ చైర్మన్.

35ఏండ్లుగా న్యాయస్థానాలలో ఉన్న భూమిని సామరస్యంగా పరిష్కరించిన నిరంజన్ రెడ్డి మీద దుష్ప్రచారం చేసి 30ఎకరాలు నెలలోపు సాధిస్తానని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుని పెబ్బేరు ప్రజలను మోసం చేసావని కర్రెస్వామి ఆరోపించారు. వనపర్తిలో ఉన్న వివాదస్పద భూమి నిరంజన్ రెడ్డి కబ్జా చేశాడని నిందా ఆరోపణలు చేసిన నీవు 18నెలలు గడిచిన నిరూపించలేకపోయావు. ఆరోపణలు నిరూపణ చేయలేని నీవు రాజీనామా చేయాలని కర్రెస్వామి డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయలేక ఏం.ఎల్.ఏ అసహనం వ్యక్తం చేస్తున్నారని ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ అలసత్వాని అడుగు అడుగునా ప్రశ్నిస్తున్న నిరంజన్ రెడ్డి మీద అక్కసుతో లేనిపోని ఆరోపణలతో ఏం.ఎల్.ఏ కాలక్షేపం చేస్తున్నాడని కర్రెస్వామి తీవ్రంగా విమర్శించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి జిల్లా న్యూస్....

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.....ప్రజావానికి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ సురభి ఆదేశించారు.( నేడే సోమవారం) కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అర్జిదారులతో దరఖాస్తు తీసుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా మంత్రి ద్వారా జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. నేడే ప్రజావాణి కి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చినట్లు తెలపారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదునపు( రెవిన్యూ) కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇంచార్జ్ లోకల్ బాడీ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. కలెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి. వనపర్తి ఆర్టీవో సుబ్రహ్మణ్యం. వివిధ శాఖల అధికారులు. అర్జిదారులు తదితరులు ఉన్నారు...

# కడపలో జరిగే మహానాడు ను విజయవంతం చేయండి

తెదేపా శ్రేణులకు :ఎమ్మెల్యే పుట్టా పిలుపు

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి

ఈనెల 26 27 28 తేదీలలో కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్త లకు మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు సోమవారం మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివ చారు వారి నిర్దేశించి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మొట్టమొదటిసారి కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని మన నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చేలా ఆయా మండలాలకు చెందిన నాయకులు బాధ్యతలు తీసుకొని ప్రజలను తరలించాలని ఆయన పిలుపునిచ్చారు తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి ఇంతవరకు కడప గడపలో మహానాడు జరగలేదని ఇప్పుడు ఆ అవకాశం మన కడప జిల్లాకు దక్కిందని



ప్రతి కార్యకర్త దృష్టిలో పెట్టుకొని మూడు రోజులపాటు జరిగే ఈ మహానాడు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు హాజరైనప్పుడే మన మైదుకూరు నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలతో పాటు జిల్లాకు లో ఉన్న సమస్యలపై కూడా ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటిని పరిష్కరించు కునేందుకు మనకు మంచి అవకాశంగా ఉంటుందని పుట్ట కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు పట్టువదలని విక్రమార్కుల్లాగా ప్రతి మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి మైదుకూరు నియోజకవర్గం కీర్తి ప్రతిష్టలను మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిలో నిలవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మైదుకూరు చాపాడు దువ్వూరు కాజీపేట బ్రహ్మంగారిమఠం మండలాలకు సంబంధించిన మండల అధ్యక్షులతో పాటు వివిధ డైరెక్టర్లు చైర్మన్లు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ముదిరాజ్ పోరాట యోధుల

## విగ్రహా ఆవిష్కరణ లు ఘనంగా నిర్వహించాలి:

## విగ్రహా ఆవిష్కరణలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



పాలమాకుల జేపీ తండా ముదిరాజ్ సంఘ ప్రతినిధులకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన హరీష్ రావు.సిద్ధిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం లోని పాలమాకుల, జేపీ తండా పరిధిలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ముద్దు బిడ్డలు, పోరాట యోధులు పండుగ సాయన్న ముదిరాజ్, కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణల కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. అందుకు ఆర్థిక సహాయం గా లక్ష రూపాయలు ఆదివారం రోజున క్యాంప్ కార్యాలయం లో హరీష్ రావు ముదిరాజ్ సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా వీరులు, ముదిరాజ్ కులం కొరకు పోరాడిన, త్యాగ ధనులు పండుగ సాయన్న ముదిరాజ్, కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్ ల విగ్రహాలు పాలమాకుల లో ఏర్పాటు చేసుకోవడం వారి ఆశయలను కొనసాగించడమే అని, అలాంటి మహనీయుల పోరాటం భావి తరాలకు తెలియజేసేందుకు విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. పాలమాకుల వద్ద ముదిరాజ్ పెద్దల కోరిక మేరకు పెద్దమ్మ దేవాలయం ను 30లక్షలతో అద్భుతం గా నిర్మించుకున్నామని ముదిరాజ్ లకు ఏ సహాయం ఉన్న నా సంపూర్ణ సహకారం ఉంటుందని హరీష్ రావు అన్నారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని చెప్పారు. లక్ష రూపాయలు ఆర్థిక సహాయం గా అందించిన హరీష్ రావు ముదిరాజ్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణలో లిక్కర్ ధరలు పెంపు

మందు బాబులకు షాక్ ఇచ్చిన సర్కారు.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మందు బాబులకు రేవంత్ సర్కారు షాక్ ఇచ్చింది ఇటీవల బీర్ల ధరలను పెంచిన ప్రభుత్వం తాజాగా మద్యం ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. విస్కీ, బ్రాందీ క్వార్టర్?పై రూ.10, ఆఫ్ బాటిల్?పై రూ.20, ఫుల్ బాటిల్?పై రూ.40 చొప్పున పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదివారం సర్క్యులర్ జారీ చేసింది. పెరిగిన ధరలు సోమవారం నుంచి అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, చీప్ లిక్కర్ ధరలు ఎలాంటి మార్పులుండవని పేర్కొంది.
మద్యం ధరల పెంపుపై మందుబాబులు మండి పడుతున్నారు. అయితే ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం మద్యం ధరలను సవరించినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. వేసవికి ముందు ఫిబ్రవరిలో బీర్ల ధరలు ఒకేసారి 15శాతం పెంచారు. రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు ఎక్సైజ్‌శాఖ ధరల పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ప్రభుత్వం బీర్ల ధరలను సవరించింది. ఇదిలా ఉండగా, గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది బీర్ల అమ్మకాలు భారీగా పెరిగాయని ఎక్సైజ్‌శాఖ పేర్కొంది. గత నెలలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.3,272.32 కోట్ల వరకు ఆదాయం వచ్చింది.

# బద్వేలులో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగ ర్యాలీ.



బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ లో ఆదివారం రాత్రి జిల్లా పరిషత్ పాఠశాల వద్ద నుండి పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి ర్యాలీ నిర్వహించిన కూటమి నాయకులు, హిందూ సంఘ నేతలు...ర్యాలీలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, బిజెపి అభ్యర్థి బొజ్జ రోసన్న మరియు టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి. డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్య నారాయణరెడ్డిభారత్-పాకిస్తాన్ కు జరిగిన యుద్ధంలో విజయం సాధించాం భారతీయ మహిళల సింధూరం తుడిచేసిన ముష్కరులకు తగిన గుణపాఠం చెప్పామంటూ యుద్ధములో అమరులైన వీర జవానులకు అమర్ వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. బద్వేలు పట్టణ ప్రజలు పలు సంఘాల నాయకులు ఆర్ఎస్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# న్యూ ఎస్.సి.కాలనీ నందు సి.సి రోడ్ల నిర్మాణం చేపట్టాలి

## సి.సి.రోడ్లు లేక గుంతలమయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ వాసుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ నందు సిసి రోడ్లు లేక, వర్షపు నీటితో గుంతల మయంగా మారిన దుస్థితి కాలనీవాసులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ప్రభుత్వ అధికారులు సమస్యను పరిష్కరించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ నందు మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరి విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తేలికపాటి వర్షం పడిన ఇక్కడి రహదారి మొత్తం గుంతలమయంతో ,బురద ఎక్కువగా ఉండడంతో వృద్ధులు, చిన్నారులు నడవలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. అంతేకాకుండా పక్కనే ఉన్న వంకలో కోళ్ల వ్యర్థాలు ,మురుగునీరు పూర్తిగా కాలనీ లోకి ప్రవేశించి దుర్వాసన విపరీతంగా ఉన్నదని తెలిపారు. తక్షణమే వంకకు ప్రహరీ గోడ నిర్మించి వంక మురుగునీరు కాలనీలోకి ప్రవేశించకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. న్యూ ఎస్సీ కాలనీ తో పాటు ఎస్ఎంటి కాలనీ మునెప్ప నగర్ నందు కూడా ఈ వంక వలన సమస్య ఏర్పడిందని తెలిపారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి గారు, ఎమ్మిగనూరు మున్సిపాలిటీ కమిషనర్ గారు ఈ కాలనీలను పరిశీలించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, వంకకు ప్రహరీ గోడ తక్షణమే యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు నాయకులు బాలరాజు,బాబు,కాలనీ వాసులు బాలస్వామి, నగేష్,రాజు,శాంతి,లక్ష్మీ,సులోచన తదితరులు పాల్గొన్నారు.

# వర్షంలో పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు ఎమ్మెల్యే బి వి. జయ నాగేశ్వర్రెడ్డి 15000 సహాయం చేశారు

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలో వర్షంలో పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు తక్షణ సహాయంగా 15000 రూపాయలు పంపిణీ చేసిన గౌరవ శాసనసభ సభ్యులు శ్రీ బి వి. జయ నాగేశ్వర్ రెడ్డి : మాచారి సోమప్ప నగర్ రేకుల షెడ్డు నందు నివాసముంటున్న కురువ శ్రీరాములు కుటుంబం లోని ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడి మెరుగైన వైద్యం కోసం కర్నూలు పంపడం అందరికీ విధితమే. గౌరవ శాసనసభ్యులు శ్రీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కాబోయే మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య గారు మరియు పట్టణ అధ్యక్షులు నవాజ్ సమక్షంలో బాధితులను పరామర్శించి కనీస అవసరాలకు 15000 రూపాయలు ఇవ్వడం జరిగింది. కుటుంబ పెద్ద శ్రీరాములు మాట్లాడుతూ మేము 13 మంది ఉమ్మడిగా కలిసి రేకుల షెడ్డునందు దాదాపు పది సంవత్సరాల నుంచి నివసిస్తున్నాం అయితే అనుకోని సంఘటన వల్ల వర్షం కురుస్తున్న సందర్భం లో బిల్డింగ్ పక్కన ఉన్న మూడంతస్తుల బిల్డింగ్ పైనుంచి ఇటుకలు పడడం ద్వారా తన కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు గాయపడిన కుటుంబ సభ్యులను ఆదుకోవాలని అదేవిధంగా ఇంటి నిర్మాణం చేపట్టాలని ధ్వంసమైనటువంటి చెడును పునర్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ముందస్తుగా అక్రమ అడ్మిషన్లు జరుపుతున్న

## విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి : PSA,SSA విద్యార్థి సంఘాలు.

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)



సోమవారం:-నిబంధనలు పాటించని కార్పొరేట్ , ప్రవేట్ విద్యా సంస్థలపై చర్యలు చేపట్టాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (పి.ఎస్.ఏ) రాష్ట్ర అధ్యక్షులు పాగంటి.రాజు
సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్.ఎస్.ఏ) రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ లు ప్రజాపరిష్కార వేదికలొ జాయింట్ కలెక్టర్ గారికి మరియు సబ్-కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు జాయింట్ కలెక్టర్ గారికి మరియు సబ్ కలెక్టర్ గారికి తెలియజేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కలర్ కలర్ పాంప్లేట్లతో కలర్ కలర్ ఫ్లెక్సీలతో ముందస్తు అడ్మిషన్లు, ప్రచారాలు చేస్తున్న కిడ్డిస్, భాష్యం, అక్షర శ్రీ, శ్రీ చైతన్య, ఇంటర్నేషనల్,విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అలాగే అధిక ఫీజులు వసులు చేయడంతో పాటు ప్రభుత్వం ఎటువంటి జీవో ఇవ్వకముందే అక్రమ అడ్మిషన్లు చేసుకుని అడ్మిషన్లు క్లోజ్ అని విద్యార్థుల తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారన్నారు. అలాగే ముందస్తు అడ్మిషన్లు చేసుకుని అలాగే తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులను వసులు చేస్తున్నారు. అడ్మిషన్లు చేయాలని టీచర్లను ఒత్తిడికి గురి చేస్తున్నారు, అడ్మిషన్ కు ఇంత అని ముడుపులు ఇస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్నారు. కావున ఇటువంటి విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ విద్యాసంస్థల ముందు ప్రత్యక్ష ఆందోళనాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రమేష్ పరమేష్ ఈశ్వర్ పాల్గొనడం జరిగింది.

# అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ పుష్కరాలపై లేదా.?

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కాళేశ్వరం ప్రతినిధి, ఉదయం న్యూస్



సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు ఏ మూలకు సరిపోతాయిపుష్కరాల నిర్వహణలో ప్రభుత్వం ఫెయిలైంది.కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యమిచ్చాం50 లక్షల మంది భక్తులకు ఏర్పాట్లు చేయలేకపోయారు.బీజేపీ అధికారంలో ఉంటే పుష్కరాలను దక్షిణాది మొత్తం పండుగలా నిర్వహించే వాళ్లం కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు. సతీసమేతంగా కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసిన కేంద్ర మంత్రిపుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని దర్శించుకున్న బండి సంజయ్ దంపతులు.
కాంగ్రెస్ ప్రభుత్వానికి అందాల పోటీపై ఉన్న శ్రద్ధ పుష్కరాల నిర్వహణపట్ల లేకుండా పోయిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని, ఆ నిధులు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు తమ ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి సరైన ఆతిథ్యం ఇవ్వలేక పోతున్నారని అసహనం వ్యక్తం చేశారు. పుష్కరాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందన్నారు.
ఏమైనా మాట్లాడితే కేంద్రం ఏం చేస్తోందని మాట్లాడతారు. అన్నీ కేంద్రమే చేస్తే ఇక మీరున్నది ఎందుకు? కేవలం ఒక ఏరియాకే పుష్కరాలను పరిమితం చేయడం సరికాదు, పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నా.కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్. కేసీఆర్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మనకు చాలా చెడ్డ పేరొచ్చింది. అట్లాగే గత ప్రభుత్వం కాళేశ్వరం ఆలయానికి రూ.వంద కోట్లు ఇస్తానని మొండి చేయి చూపింది. ప్రస్తుత సీఎం కూడా 200 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చారు. గతంలో వేములవాడకు కూడా ఇట్లనే హామీ ఇచ్చారు. కానీ ఎన్ని నిధులిచ్చారో ప్రజలందరికీ తెలుసు. ఇకనైనా ఒట్టి హామీలను పక్కనపెట్టి కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నా.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి:

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్





జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని భూభారతి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో జిల్లాలో 2027 ఇండ్లు మంజూరు అయ్యాయని, అన్ని ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి నిర్మించేలా చూడాలని అన్నారు. మంజూరైన వారిలో అనర్హులు ఉంటే వారిని తొలగించి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఆ స్థానాల్లో భర్తీ చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరైనా నిర్మాణం వద్దనుకునే వారి స్థానంలో పేదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.
జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ల లాగిన్లలో 329 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటన్నింటినీ తక్షణమే విచారించి పై అధికారుల లాగిన్ కి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, వెటర్నటీ దవాఖానాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలను తక్షణమే తరలించాలని పేర్కొన్నారు. పంచాయతీ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్థల ఎంపిక పూర్తయిన గ్రామాల్లో భవనాల నిర్మాణానికి మార్కింగ్ చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం బ్యాంక్ లింకేజీ ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజావాణికి 319 దరఖాస్తులు:

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 319 దరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.

ఉదయం న్యూస్



# కనీవిని ఎరుగని రీతిలో కడపలో మహానాడు





## 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ

## ఏర్పాట్లు పరిశీలించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు హెూంమంత్రి ఇతర మంత్రులు

## నాలుగు రోజుల్లో వేదిక పూర్తి

## ముఖ్యమంత్రి బస చేసే ప్రాంతాన్ని పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్ ఎస్పీ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు ను కనివిని ఎరుగని రీతిలో నిర్వహించాలని టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రారా చంద్రబాబునాయుడు నిర్ణయించారు ఈ విషయాన్ని పార్టీ నేతలు చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా కావడంతో మహానాడు పై తెలుగుదేశం పార్టీ పూర్తిగా దృష్టి పెట్టింది ఈ నెల 27 28 29 తేదీల్లో కడప నగర శివారు పబ్బాపురంలోని 125 ఎకరాల ఉపాధ్యాయుల లే అవుట్ లో ఏర్పాట్లు చక చక జరుగుతున్నాయి మహానాడు జరిగే తొలి రెండు రోజులు 23 వేల ప్రతినిధుల సభ ఉంటుంది పార్టీ సిద్ధాంతాలు ఐడియాలజి పై రాయలసీమ అభివృద్ధిపై చర్చ ఉంటుందని పార్టీ నాయకులు చెబుతున్నారు చివరి రోజున 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించి పార్టీ సత్తా చాటాలని పార్టీ నాయకులు నడుము కట్టారు మానాడు విజయవంతం చేసేందుకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఉండేందుకు ఆదివారం సాయంత్రం మహానాడు వేదిక వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు అధ్యక్షతన కోఆర్డినేషన్ సమావేశం జరిగింది హెూంమంత్రి అనిత తోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్ నిమ్మల రామానాయుడు అనగాని సత్య ప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ రాంప్రసాద్ రెడ్డి సవిత బీసీ జనార్దన్ రెడ్డి ఎంపిలు కాలువ శ్రీనివాసులు ఎమ్మెల్యేలు పుత్త చైతన్య రెడ్డి ఆర్ మాధవి వరదరాజు రెడ్డి పుట్ట సుధాకర్ యాదవ్ అమర్నాథ్ రెడ్డి నల్లారి కిషోర్ రెడ్డి ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి బీద రవిచంద్ర మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి టిడిపి కడప జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూత్తా నరసింహారెడ్డి అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు జగన్మోహన్ రాజు రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి హరి ప్రసాద్ మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి బద్వేలు సమన్వయకర్త రితేష్ రెడ్డి జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ఆడ చైర్మన్ రూపానంద రెడ్డి ఏపీఐఐసి చైర్మన్ రామరాజు ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరి తదితర టిడిపి నాయకులు హాజరయ్యారు

**5 లక్షల ముందితో బహిరంగ సభ**

బహిరంగ సభను తెలుగుదేశం పార్టీ ప్రతిష్టత్మకంగా తీసుకుంది కడపకు సమీపంలో ఉన్న రాయలసీమ జిల్లాలతోపాటు నెల్లూరు ప్రకాశం జిల్లాలోని 50 నియోజవర్గం నుంచి ఐదు లక్షల మందిని సమీకరించాలని పార్టీ నిర్ణయించింది ఉమ్మడి కడప జిల్లా నుంచి 2.20 లక్షల మందిని జన సమీకరణ చేయాలని టిడిపి నిర్ణయించింది ఇందులో కడప కమలాపురం నుంచి 50 వేల మందిని తీసుకురావాలని పార్టీ నాయకులు నిర్ణయించారు మిగతా నియోజకవర్గం నుంచి 15 వేల నుంచి 20 వేల వరకు జన సమీకరణ చేయాలని పార్టీ నాయకులు ఒక నిర్ణయానికి వచ్చారు జన సమీకరణ కోసం ఇంచార్జలను పెట్టారు కడపకు

ఆడపాటి రాజా బిటి నాయుడు బద్వేల్ కు అమర్నాథ్ రెడ్డి కమలాపురానికి ఏలూరు సాంబశివరావు జమ్మలమడుగు జయ నాగేశ్వరరావు ప్రొద్దుటూరుకు ప్రభాకర్ చౌదరి


రాయచోటికి పుల్లారావు రైల్వే కోడూరు కు దీపక్ చౌదరి మైదుకూరుకు దేవినేని ఉమామహేశ్వరరావు పులివెందులకు ఆంజనేయులు నియమించారు అలాగే 50 నియోజకవర్గాలకు ఇంచార్జను నియమించారు

**నాలుగు రోజుల్లో వేదిక పూర్తి**

125 ఎకరాల్లో మహానాడు నిర్వహిస్తున్నారు ప్రస్తుతానికి ముళ్ళ పొదలు తొలగించి లెవెల్ చేశారు అయితే ఈనెల 23వ తేదీ లోపు వేదికను పూర్తి చేయాలని నిర్ణయించారు నేటి నుంచి రాత్రింబవళ్లు పనులు చేసున్నారు తొలి రెండు రోజుల్లో జరిగే ప్రతి నిధుల సమావేశానికి ఒక వేదిక బహిరంగ సభకు మరో వేదిక నిర్మిస్తున్నారు ఇక ఎగ్జిబిషన్ బ్లడ్ డొనేషన్ గ్యాలరీలు ఇలా అన్నింటిని అందుబాటులోకి తీసుకువస్తున్నారు నిర్వహణకు రెండు సంస్థలకు అప్పగించారు అలాగే బహిరంగ సభ సమీపంలోని పార్కింగ్ కు స్థలాన్ని కేటాయించడంతోపాటు అక్కడ అన్ని ఏర్పాట్లు చేయాలని అనుభవించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజులు పాటు ఇక్కడే బస చేస్తున్నారు ఈ నేపథ్యంలో ఆయన బసచేసే ప్రాంతాన్ని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పరిశీలించారు ముఖ్యమంత్రి బస చేసే ప్రాంతాల్లో

భద్రత విఐపి లకు ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా గ్రీన్ ఛానల్ ట్రాఫిక్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు వీఐపీలు వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు చూస్తున్నారు.

# ‘మోడీ-లోకేష్’ భేటీపై చర్చోపచర్చలు...!?




భారత ప్రధాని ‘మోడీ’తో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ‘నారా లోకేష్’ భేటీ కావడంపై రాజకీయ, అధికార, అనధికార వర్గాల్లో చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఒక రాష్ట్ర మంత్రితో ప్రధాని ఏకంగా రెండున్నర గంటల సేపు సమావేశం అవడమే దీనికి ప్రధాన కారణం. గతంలో ఎప్పుడూ ఏ ప్రధాని ఇలా ఒక మంత్రితో రెండున్నర గంటల సేపు సమావేశమైంది లేదూ...అంత సేపూ చర్చించిదీ లేదు. అయితే...ఇప్పుడు ‘లోకేష్’తో ప్రధాని ‘మోడీ’ అంత సేపు భేటీ కావడంపై రకరకాల చర్చలు సాగుతున్నాయి. వారిద్దరూ ఏమి చర్చించారు..ఏ అంశంపై చర్చ సాగింది..అనేదానిపై రకరకాలైన ఊహాగానాలు వస్తున్నాయి. వారిద్దరి భేటీ మర్యాద పూర్వకంగానే జరిగిందనేది అధికారవర్గాల మాట. వాస్తవానికి రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ‘లోకేష్’ను తనను కలవాలని రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు రెండుసార్లు ‘మోడీ’ సూచించారు. ఇటీవల అమరావతి పునఃప్రారంభం సభ సందర్భంగానూ ‘మోడీ’ ‘లోకేష్’ను తనను కలవాలని చెప్పారు. దీంతో..‘లోకేష్’ తన కుటుంబంతో ‘మోడీ’ని కలిశారు.ఇప్పుడీ కలయికపై రాజకీయంగా, వ్యక్తిగతంగానూ చర్చలు సాగుతున్నాయి. ఎందుకు ‘మోడీ’ ‘లోకేష్’కు అంత ప్రాధాన్యత ఇచ్చారు..? వారిద్దరి మధ్య ఏం చర్చలు సాగాయి. రాజకీయ చర్చలా...లేక వ్యక్తిగత చర్చలా....? అనేదానిపై ఊహాగానాలు సాగుతున్నాయి. గత కొన్నాళ్లుగా ‘టిడిపి’లో నాయకత్వ మార్పు జరుగుతుందని జోరుగా ప్రచారం సాగుతోంది. ముఖ్యమంత్రి ‘చంద్రబాబునాయుడు’ తన పదవి నుంచి వైదొలగి ‘లోకేష్’ను ముఖ్యమంత్రి చేస్తారనేది ఆ ప్రచార సారాంశం. ఆ మధ్య ‘లోకేష్’కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని కొందరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. టిడిపి ఎమ్మెల్యేలు ఉపముఖ్యమంత్రి పదవి ‘లోకేష్’ ఇవ్వాలనడంతో కూటమిలో ఉన్న ‘జనసేన’ పార్టీ నాయకులు ‘పవన్ కళ్యాణ్’ను సిఎం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో..‘లోకేష్’ ఉపముఖ్యమంత్రి పదవి ప్రచారం ఆగిపోయింది. అయితే..మరో మూడుసార్లు ‘చంద్రబాబే’ సిఎంగా ఉండాలని ‘పవన్’ అనడంతో..ఇక ఆ చర్చకు ఫుల్‌స్టాప్ పడింది. అయితే ఇప్పుడు టిడిపి ‘మహానాడు’ సందర్భంగా ‘లోకేష్’ను టిడిపి జాతీయ అధ్యక్షునిగా నియమిస్తారని, తరువాత ఆయననే ముఖ్యమంత్రి చేస్తారనే ప్రచారం సాగుతోంది. వాస్తవానికి ‘చంద్రబాబు’ కుటుంబ సభ్యులు కూడా ‘లోకేష్’ను త్వరగా ముఖ్యమంత్రిని చేయమని ‘చంద్రబాబు’పై ఒత్తిడి తెస్తున్నారు. ‘చంద్రబాబు’ వయస్సు, ఆరోగ్యరీత్యా వచ్చే ఎన్నికల నాటికి ఆయన క్రియాశీలకంగా ఉండరని, ఇప్పుడే ‘లోకేష్’కు ఆ బాధ్యతలు అప్పగిస్తే..ఆయనకు అనుభవం వస్తుందని వారు భావిస్తున్నారనే ప్రచారం ఉంది.ఈ నేపథ్యంలో ‘మోడీ’తో ‘లోకేష్’ ముఖ్యమంత్రి పదవిపై చర్చలు జరిపారా..? అనే ఊహాగానాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ ‘మోడీ’ ‘పవన్ కళ్యాణ్’కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, అవకాశం ఉంటే..ఆయనకే ముఖ్యమంత్రి పదవిని అప్పచెపుతారనే ప్రచారం ఉంది. ఈ పరిస్థితుల్లో ‘లోకేష్’ తనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని ‘మోడీ’ని కోరారా..? తనకు మద్దతు ఇవ్వాలని ఆయన అడిగి ఉంటారనే ఊహాగానాలు ఉన్నాయి. అయితే..ఇవన్నీ ఏమీ జరిగి ఉండవని కేవలం ఆ భేటీ మర్యాద పూర్వకంగానే సాగిందని ‘టిడిపి’ వర్గాలు అంటున్నాయి. మరోవైపు ‘లోకేష్’ పనితీరు ‘మోడీ’కి నచ్చిందని, అందుకే ఆయనను పిలిపించుకున్నారని ‘లోకేష్’ మద్దతుదారులు అంటున్నారు. కాగా అధికారవర్గాల నుంచి మరోసమాచారం వస్తోంది. ‘లోకేష్’ పనితీరు బాగానే ఉంది..కానీ..ఆయన పేరుతో పెద్ద ఎత్తున్న అవినీతి జరుగుతుందనే సమాచారం ‘మోడీ’ వద్ద ఉందని, దీన్ని ‘మోడీ’ ప్రస్తావించి హెచ్చరించారని వారు అంటున్నారు. జాగ్రత్తగా చేసుకోవాలని, మంచి భవిష్యత్తు ఉందని..అవినీతిపై జాగ్రత్తగా ఉండాలని ఆయన చెప్పారంటున్నారు. దీనిలో నిజానిజాలేమిటో తెలియదు. కాగా..‘లోకేష్’కు

‘మోడీ’ అంత

సమయం ఇవ్వడంపై ‘లోకేష్’ను అభిమానించేవారు ఆనందడోలికల్లో తేలియాడుతున్నారు. తమ నేతను ‘మోడీ’ అంత నేత అంత సమయం ఇవ్వడంపై సోషల్‌మీడియాలో ఆయనకు మద్దతుగా భారీగా పోస్టులు పెడుతున్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న ‘జగన్’కు కానీ, జనసేన అధినేత ‘పవన్ కళ్యాణ్’కు కానీ.‘.మోడీ’ అంత సమయం ఇవ్వలేదని..తమ నేతకు మాత్రమే అంత సమయం ఇచ్చారని, ఇదంతా తమ నేత ఘనత అంటూ వారు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే..ఇది వాస్తవమే. ‘లోకేష్’కు ఇచ్చినంత సమయం ‘పవన్’కు గానీ..‘జగన్’కు కానీ ‘మోడీ’ ఇవ్వలేదు. అయితే మరి కొందరు సందేహాస్పదులు మాత్రం వారిద్దరి భేటీపై పరోక్ష విమర్శలు గుప్పిస్తున్నారు. ‘మోడీ కౌగిలి’ దుతరాష్ట్రకౌగిలి ఎంటూ ఎద్దేవా చేస్తున్నారు. మొత్తం మీద..వారిద్దరి భేటీపై భారీగా చర్చలు, ఊహాగానాలు సాగుతున్నాయి. ఏదో జరగబోతోందంటూ రాజకీయవర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. చూద్దాం..ఏమి జరుగుతుందో..?

# అరెస్టు కాకముందే.. ఆర్తనాదాలు...!



మద్యం కేసులో సిఐడీ దూకుడుగా ముందుకు వెళుతూండడంతో..వైకాపా పెద్దల్లో ఆందోళన రోజు రోజుకు పెరిగిపోతోంది. అధికారంలో ఉన్నప్పుడు నాసిరకం మద్యం అమ్మి పేదల రక్తం తాగిన జగన్ బృందాన్ని కూటమి ప్రభుత్వం రోజుకొకరి చొప్పున అరెస్టు చేసుకుంటూపోతోంది. కేసులో కీలకమైన వ్యక్తులందరినీ అరెస్టులు చేస్తూ బిగ్‌బాస్‌ను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. మొదట ఈ కేసులో బేవరేజిస్ కార్పొరేషన్ ఎండి వాసుదేవరెడ్డిని అరెస్టు చేసి కీలక ఆధారాలు సంపాదించిన సిఐడీ తరువాత వరుస బెట్టి కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పలను అరెస్టు చేసింది. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి వీరంతా అత్యంత సన్నిహితులు. నాసిరకం మద్యాన్ని అమ్మి బస్తాల కొద్ది సొమ్ములను జగన్‌కు వీరు చేర్చినట్లు అభియోగాలను సిఐడి నమోదు చేసింది. ఈ క్రమంలోనే వీరందరినీ అరెస్టులు చేస్తోంది. వారి అరెస్టులను ఆపడానికి..జగన్ భారీ ఎత్తున సొమ్ములను వినియోగించి సుప్రీంకోర్టు వరకూ వెళ్లినా వారికి ఉపశమనం లభించలేదు. ఈ పరిస్థితుల్లో ఇప్పటి వరకూ కీలకమైన నిందితులు అరెస్టు కావడంతో అసలు సొమ్ములు బొక్కిన జగన్‌ను అరెస్టు చేస్తారనే వార్తలు భారీగా వస్తున్నాయి. అక్రమ మద్యం కేసులో ప్రధాన లబ్ధి చేకూరింది జగన్ దంపతులకేనని, ఇప్పుడు వారిని అరెస్టు తప్పదనే అంచనాలు ఉన్నాయి. అయితే..ఈ కేసులో ఇంకా జగన్‌ను ప్రశ్నించనప్పటికీ..ఆయన పార్టీ, ఆయన సోషల్ మీడియా..అప్పుడే ఆయనను అరెస్టు చేసినట్లు ఒక్కటే ఆర్తనాదాలు చేస్తోంది. తమ నేతను అరెస్టు చేయబోతున్నారంటూ..ఆయనను సమర్ధించే సోషల్ మీడియా, ఆయన కూలి ఇచ్చి పోషించే మీడియా ఏడ్పులు మొదలెట్టింది. ఈ కేసుతో జగన్‌కు సంబంధం లేదని, అయినా..ఆయనను ఇరికించడానికి కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందంటూ పాత పాటే పాడుతోంది. జగన్ ఇచ్చిన కూలీ తీసుకుని వందల కొద్ది యూట్యూబ్ ఛానెల్స్ ఆయన అరెస్టుపై ముందే ఏడ్పులు, పెడబొబ్బలు పెడుతోంది. ప్రతికార రాజకీయాల కోసమే తమ నేతను అరెస్టు చేయబోతున్నారని, గతంలో చంద్రబాబును జగన్ అరెస్టు చేయించారు కనుక..ఇప్పుడు వాళ్లు జగన్‌ను అరెస్టు చేయించబోతున్నారని, ఇది ధర్మం కాదని హితోక్తులు చెబుతున్నారు. అయితే..ఐదేళ్లపాటు..తనను సమర్ధించే ఎస్సీ, ఎస్టీ,బీసీ, నిరుపేదల రక్తాన్ని నాసిరకం మద్యాన్ని అమ్మి జగన్ పీల్చేసినా..ఈ కూలి మీడియాకు ఇసుమంత బాధ కూడా లేదు. తమకు కూలి ఇస్తున్నారు కాబట్టి..జగన్ భజన చేయడం..ఆయన ఏడ్వమన్నప్పుడు ఏడుస్తూ అరెస్టు నాటకాన్ని రక్తి కట్టిస్తున్నాయి. ఐదేళ్లలో మద్యం విషయంలో ఏమి జరిగిందో..రాష్ట్రం మొత్తం చూసినా..జర్నలిస్టులు అని చెప్పుకునే ఎర్నలిస్టులకు చింతాకంతైనా బాధ లేదు. సొమ్ముల కోసం..వీళ్లు చేస్తోన్న హంగామాను రాష్ట్ర ప్రజానీకం నిశితంగానే గమనిస్తోంది.

# అసలు ఆర్టికల్ 370 ఏంటి..

## దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు.. ఎందుకు రద్దు చేశారు?

ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన అంశంపై తాజాగా సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. అది రాజ్యాంగ బద్ధమే అని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే అసలు ఈ ఆర్టికల్ 370 అంటే ఏంటి. దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దాన్ని ఎందుకు తొలగించారు. ఆర్టికల్ 370 అమలులో ఉన్నపుడు జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి ప్రత్యేక ప్రతిపత్తి ఉండేది. ఆర్టికల్ 370 రద్దు చేయకముందు దేశంలోని మిగితా రాష్ట్రాల కంటే జమ్మూ కాశ్మీర్‌కు కొన్ని ప్రత్యేకతలు ఉండేవి. అయితే భారత్‌లో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్ కూడా దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఉండాలనే క్రమంలో కేంద్ర ప్రభుత్వం 2019 లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని విచారణ జరిపిన కోర్టు.. తాజాగా ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ బద్ధమేనని స్పష్టం చేస్తూ తీర్పు వెలువరించింది.

2019 ఆగస్టు 5న, భారత హెూం మంత్రి అమిత్ షా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# ఇలా చేస్తే తగ్గుతుంది..!



కొన్నిసార్లు.. ఏదో బరువు మోసినట్లు, మెడపై ఒత్తినట్లు.. మెడ నుంచి భుజాల వరకూ నొప్పి వస్తూ ఉంటుంది. ఇలా ఉంటే.. ఏ పని చేసుకోలేరు, చిన్న బరువు ఎత్తినా ఇబ్బందిగా ఉంటుంది. అదే పనిగా కంప్యూటర్ ముందు కూర్చొన్నా, వంటగదిలో గంటల కొద్దీ నిలబడి పనిచేసినా ఈ నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఈ స్టోరీలో చూద్దాం.

కుర్చీలో నిటారుగా కూర్చోవాలి. చేతులను అలాగే ఉంచి, భుజాలతో చెవులను తాకుతున్నట్లుగా చేయాలి. అలా 10-20 సార్లు చేయండి. ఆ తర్వాత నిటారుగా కూర్చొని మెడ వంచి తల భుజానికి ఆనేలా కొన్ని సెకన్లపాటు ఉంచాలి. ఇరువైపులా కొద్దిసేపు ఇలా చేస్తే నొప్పి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

నొప్పి ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటే.. పని పక్కన పెట్టి, కొంచెం సేపు పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఇంకా తగ్గకపోతే.. ఏదైనా క్లాత్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని నొప్పి ఉన్న ప్రాంతంలో అద్ది ఉంచండి. 10-20 నిమిషాలు ఉంచితే నొప్పి దూరమవుతుంది. రోజులో కనీసం 3-4 సార్లు ఇలా చేస్తే నొప్పి కొంత తగ్గుతుంది.

చేతులను ముందుకు చాచి, ఒక్కో చేతిని సవ్య, అపసవ్య దిశల్లో సర్కిల్‌లో తిప్పాలి. ఇలా 5-10 నిమిషాలు చేసినా ఉపశమనం దొరుకుతుంది. %ంష్ర్తశీబశ్రీఎవతీ జూఖఱఅ మెడ నుంచి భుజం వరకు నొప్పి ఇబ్బంది పెడుతుంటే.. చేతులను పక్కకీ, ముందుకీ చాచండి.. ఆ తర్వాత కిందకి దించండి. కుర్చీలో మెడను వెనక్కి వాల్చినట్లు కూర్చున్నా మంచిదే.

శరీరం అలసి పోయినా.. ఏదో పొడుస్తున్నట్లుగా ఈ నొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. అదే పనిగా కూర్చొని లేదా నిల్చొని ఉంటున్నామని అనిపిస్తే మధ్య మధ్యలో




నడవడం, కాసేపు చేతులు, మెడ స్ట్రెచింగ్ వంటివి చేస్తే ఈ సమస్య ఉండదు. గోరువెచ్చని నీటిలో కాస్త కళ్లుప్పు వేసుకొని స్నానం చేసినా వాపు కారణంగా వచ్చే నొప్పు తగ్గుతుంది. లేదూ వేడినీటి కాపడమైనా సరిపోతుం ది. అయితే నేరుగా చర్మంపై పెట్టకండి. ఏంత చేసిన నొప్పి తగ్గకపోతే.. డాక్టర్‌ను సంప్రదిం చడం మేలు.

# చలికాలంలో వెల్లుల్లి తింటే..



చలికాలంలో డైట్‌లో చేంజెస్ చేయడం చాలా ముఖ్యం. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అందులో భాగంగా వెల్లుల్లి తినడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం.

చలికాలంలో వెల్లుల్లి తింటే చాల సమస్యలు దూరమవుతాయి. వెల్లుల్లిలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలని దూరం చేసే ఎన్నో లక్షణాలు ఉన్నాయి. వెల్లుల్లిలో ఉండే కొన్ని పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. దీంతో చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.



వెల్లుల్లిలోని పోషకాలు.. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు సాయపడతాయి. అల్లిసిన్ అనే సమ్మేళనం కూడా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్స్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి ఇమ్యూనిటీని పెంచుతాయి.

జలుబు, ఫ్లూ.. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలతో చిన్నపిల్లలే కాకుండా పెద్దలు కూడా బాధపడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్‌గా వెల్లుల్లిని తినాలి. వెల్లుల్లిని పచ్చళ్ళ, కూరల్లో కలపి తింటే ఇమ్యూనిటీ పెరిగి జలుబు దూరమవుతుంది.

శరీర ఉష్ణోగ్రత పెరగడం.. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉన్నాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతని పెంచి చలిని తగ్గిస్తుంది. వెల్లులి తీసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకి వెచ్చదనాన్ని అందించి జలుబు నుండి ఉపశమనం అందుతుంది.

గుండె ఆరోగ్యం.. చలికాలంలో వెల్లుల్లి రసం తీసుకుంటే వ్యాధులని తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు, ఇతర సమస్యలు దూరమవుతాయి.

ఇమ్యూనిటీ.. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెరుగుతుంది. కాబట్టి, చలికాలంలో వెల్లుల్లి తినడం మంచిది. జీర్ణరసాలు, ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించ డంలో సాయపడుతుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాలను గ్రహించడాన్ని సులభతరం చేస్తుంది. దీంతో ఆహారం నుండి అవసరమైన పోషకాలు శరీరానికి అందుతాయి.

# ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి



మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి..



మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.



మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శు భ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# ముఖం మెరుస్తుందట..



ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.



బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.

మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది.



రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.

పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.



# ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ఫ్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బెర్రీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.





ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.



వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.



ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

# జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు..!

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాబ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, అశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.



ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.

ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వ్యూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.



వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.



కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.



షుగర్ ఫుడ్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.



కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.

ఉదయం న్యూస్



# తట్టుకోలేక ఏడ్చేశా..



సినీ ఇండస్ట్రీ అంటేనే గ్లామర్ ప్రపంచం. కళ్లుచెదిరే మేకప్పులు, ధగధగలాగే కాస్ట్యూమ్స్ ఇలా ఎక్కడ కనిపించినా హీరోయిన్లు తళతళ మెరిపిసోతుంటారు. హాట్ హాట్ ఫోజులతో ఫోటోషూట్లు చేస్తూ సోషల్‌మీడియాలో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంటారు. అయితే లేడీ పవర్‌స్టార్‌గా ముద్రపడిన సాయిపల్లవి తీరు ఇందుకు భిన్నంగా ఉంటుంది. బయటే కాదు సినిమాలోనూ మేకప్ అన్నదే వేసుకోదు. మొహం మీద మొటిమలతో మామూలు వస్త్రధారణతో ఒక సాధారణ మహిళ ఎలా ఉంటుందో అలాగే కనిపిస్తుంది సాయిపల్లవి. ఆ వ్యవహారశైలే ఆమెను అందరికీ మరింత దగ్గర చేసింది. ఫిదా, పడిపడి లేచె మనసు, శ్యామ్ సింగరాయ్, ఎంసీయే, లవ్‌స్టోరీ ఇలా విభిన్న కథా చిత్రాలతో తెలుగువారికి మరింత దగ్గరైంది. తాజాగా వచ్చిన 'తండేల్'తో బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టిన సాయిపల్లవి ప్రస్తుతం హిందీలో 'రామాయణ' మూవీలో సీతగా నటిస్తోంది. కొనాళ్లక్రితం ఓ టీవీ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో 'శ్యామ్ సింగరాయ్' మూవీలో తనకు ఎదురైన అనుభవాల గురించి చెప్పుకొచ్చింది సాయిపల్లవి. 'శ్యామ్ సింగరాయ్'లో నేను ఉండే సన్నివేశాలన్నీ చాలావరకు రాత్రిపూటే షూట్ చేసేవాళ్లు. అప్పటివరకు నాకు నైట్ షూట్‌లు అలవాటు లేదు. దీంతో ఏరోజుకారోజు షూట్ పూర్తికాగానే ఎంతో ఆనందపడేదాన్ని. నాకు పగలు నిద్రవచ్చేది కాదు. అందువల్ల రాత్రిళ్లు నా పరిస్థితి దారుణంగా ఉండేది. తెల్లవారుజాము వరకు మేల్కోని ఉండాల్సి రావడం నావల్ల అయ్యేది కాదు. ఒకటి కాదు రెండు ఏకంగా 30 రోజులు నా పరిస్థితి అలాగే ఉండేది. 'శ్యామ్ సింగరాయ్' చేస్తూనే.. పగలు అప్పటికే నేను సైన్ చేసిన సినిమాల షూటింగ్‌కి వెళ్లాల్సి వచ్చేది. దీంతో క్షణం తీరిక లేక, నిద్రలేక మానసిక ఒత్తిడికి గురయ్యేదాన్ని.



# పవర్‌ఫుల్ రోల్‌లో చందమామ

ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ బాలీవుడ్‌లో భారీ ప్రాజెక్ట్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణ చిత్రంలో కాజల్‌కి కీలక పాత్ర దక్కినట్లు సమాచారం. ఈ సినిమాలో ఆమె రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడిగా యాష్ ఎంపిక అయ్యాడు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ ఎంట్రీతో సినిమాపై హైప్ క్రియేట్ అయింది.

'యానిమల్' మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టిన రాకింగ్ స్టార్ రణ్‌బీర్ కపూర్, లేడీ పవర్ స్టార్ సాయిపల్లవి జంటగా నితీశ్ తివారీ డైరెక్షన్లో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఇందులో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి సీతారాములుగా నటిస్తుండగా.. కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్న యష్ రావణుడిగా కనిపించనున్నాడు. ఇక హనుమంతుడిగా సన్నీడియోల్, ఇంద్రుడిగా కునాల్ కపూర్, దశరథుడిగా అరుణ్ గోవిల్, ఇంద్రుడిగా కునాల్ కపూర్ నటిస్తున్నారు. ప్రైమ్ ఫోకస్ స్టుడియోస్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై నమిత్ మల్హోత్రా,, యాష్ సంయుక్తంగా దీన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.835 కోట్లు వెచ్చిస్తున్నట్లు బాలీవుడ్ టాక్. ఈ సినిమాకి సంబంధించి షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీకి షూటింగ్ ఫోటోలు కొంతకాలం క్రితం లీక్ కావడంతో మేకర్స్ అప్రమత్తమయ్యారు. ఇకపై ఎలాంటి లీకులు బయటకు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ఫస్ట్ పార్ట్ 026 దీపావళికి విడుదల కావచ్చని అంచనా.

ఇక ఈ సినిమాకు సంబంధించి అనేక వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా నటీనటుల ఎంపికపై రూమర్స్ గట్టిగానే వస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం ప్రకారం ఈ మూవీలో కాజల్ అగర్వాల్ నటించనుంది. రామాయణ ఇతిహాసంతో రావణుడి సతీమణి అయిన మండోదరికి ఎంత ప్రాధాన్యత ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బాలీవుడ్ రామాయణలో ఆ పాత్ర కోసం కాజల్‌ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇందులో రావణుడిగా యష్ నటిస్తుండగా.. ఆయనకు జోడీగా కాజల్‌ని ఎంపిక చేసినట్లు వార్తలొస్తున్నాయి. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక సమాచారం రావాల్సి ఉంది. తెలుగులో ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించిన కాజల్ అగర్వాల్‌కి బాలీవుడ్ కొత్తేమీ కాదు. సింగం, స్పెషల్ 26 వంటి హిందీ చిత్రాల్లో కాజల్ నటించి మెప్పించింది. ఇప్పుడు 'రామాయణ' లాంటి భారీ బడ్జెట్ చిత్రంలో ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తుండటంతో ఆమె ఎలా కనిపిస్తుందోనని అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

రామాయణంలో మండోదరి పాత్రకు విశేషమైన ప్రాధాన్యత ఉన్న సంగతి తెలిసిందే. విశ్వకర్మ పుత్రుడైన మయబ్రహ్మ, దేవకన్య అయిన హేమకు కలిగిన సంతానం. రావణుడిని పెళ్లాడిన తర్వాత ఈమెకు ఇంద్రజిత్తు అనే కుమారుడు పుడతాడు. లంకా నగరానికి రాజైన రావణుడు చేసే అకృత్యాలను ఖండిస్తూ భర్తకు మంచి సలహాలు ఇచ్చే పాత్ర ఆమెది. సీతను ఎత్తుకొచ్చినప్పుడు తప్పని వారించి ఆమెను రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కథా ప్రాధాన్యమున్న ఇలాంటి పాత్రకు సీనియర్ మరియు పాపులర్ నటి అయితే బాగుంటుందని భావించే మేకర్స్ కాజల్‌ని సెలక్ట్ చేసినట్లు సమాచారం.

# కూతురు పెళ్లికి సీఎంని రావొద్దన్న కృష్ణ..



సూపర్‌స్టార్ కృష్ణ రీల్ లైఫ్‌లోనే కాదు రియల్ లైఫ్‌లోనూ డేరింగ్‌గా ఉండేవారు. ఆయన పెద్దకుమార్తె పద్మావతి వివాహం 1991లో గల్లా జయదేవ్‌తో చెన్నైలో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఆహ్వానించిన తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, భారీ సెక్యూరిటీ కారణంగా అతిథుల్లో కొంతమందిని వెనక్కి పంపించాలంటూ అభ్యర్థించగా, కృష్ణ ఆమెను పెళ్లికి రావొద్దని చెప్పేశారు. ఈ విషయాన్ని జయలలిత పెద్ద మనసుతో అంగీకరించి బొకే పంపించారు. ఇది అప్పట్లో తెగ చర్చకు దారి తీసింది. తెలుగు సినీ ఇండస్ట్రీలో సూపర్‌స్టార్ కృష్ణ అంటే సాహసానికి మరోపేరు. నటుడిగానే కాదు, నిర్మాత, దర్శకుడిగానూ సత్తా చాటారాయన. కృష్ణకి 1962లో మేనమామ కూతురు ఇందిరాదేవితో వివాహమైంది. ఇందిరతో వివాహమైన నాలుగేళ్లకు 1969లో విజయనిర్మలతో కృష్ణకు రెండో వివాహమైంది. దాదాపు 48 సినిమాల్లో విజయనిర్మలతో కలిసి ఆయన నటించారు. మొత్తం 16 సినిమాలకు దర్శకత్వం వహించిన కృష్ణ.. 1974లో ఉత్తమ నటుడిగా నంది పురస్కారం సొంతం చేసుకోగా.. 1976లో కేంద్ర కార్మికశాఖ నటశేఖర్ అనే బిరుదుతో ఆయనను సత్కరించింది. 1997లో ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం కృష్ణకు దక్కింది. సినిమాల్లోనే కాదు నిజజీవితంలోనూ కృష్ణ డేరింగ్‌గానే ఉండేవారు. ఎంతలా అంటే తన కూతురు పెళ్లికి రాష్ట్ర ముఖ్యమంత్రినే రావొద్దని చెప్పేటంత. కృష్ణ పెద్దకుమార్తె పద్మావతి వివాహం 1991, జూన్ నెలలో చెన్నైలో గల్లా జయదేవ్‌తో అట్టహాసంగా జరిగింది. పారిశ్రామికవేత్త అయిన గల్లా రామచంద్రరావు, అరుణకుమారి దంపతుల ఏకైక కుమారుడు జయదేవ్ అమరరాజా బ్యాటరీస్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపారాన్ని విస్తరించారు. తెలుగుదేశం పార్టీ నుంచి గుంటూరు ఎంపీగా రెండు పర్యాయాలు సేవలందించిన ఆయన మొన్నటి ఎన్నికల్లో తప్పుకోవడంతో పాటు రాజకీయాలకు దూరమయ్యారు. పద్మావతి, జయదేవ్ పెళ్లిని చెన్నైలో అట్టహాసంగా జరిపించారు కృష్ణ. సినీ, రాజకీయ రంగాలకు చెందిన చాలామంది ఈ పెళ్లికి హాజరయ్యారు. అప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జయలలితను సైతం ఆయన ఆహ్వానించారు. అయితే భారీ సెక్యూరిటీతో ఉండే జయలలిత ఈ పెళ్లికి రావాలంటే అతిథుల కోసం వేసిన రెండు వరుసలు ఖాళీ చేయడంతో పాటు చాలామందిని వెనక్కి పంపించేయాలని చెప్పారట. అప్పటికే, మంత్రులు, పెద్ద పెద్ద రాజకీయ నాయకులూ, వ్యాపారవేత్తలు అక్కడ ఆసీనులై ఉన్నారు. పెళ్లికి వచ్చిన అతిథులను లేవమని చెప్పడానికి మనస్సు అంగీకరించని కృష్ణ.. ఆమెనే పెళ్లికి రావొద్దని చెప్పేశారట. ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రినే తన పెళ్లికి రావొద్దని కృష్ణ చెప్పడం అక్కడ అందరినీ షాక్‌కి గురిచేసింది. యలలిత నుంచి ఎలాంటి స్పందన వస్తుందోనని టెన్షన్ పడిపోయారట. అయితే కృష్ణ ఇబ్బం దిని అర్థం చేసుకున్న జయలలిత ఈ విషయాన్ని చాలా స్పోర్టివ్‌గా తీసుకుని వధూవరులకు బొకే పంపించారట. అలా పద్మావతి, జయదే వ్‌ల వివాహం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది.

# రవికి జోడీగా మలయాళ బ్యూటీ?





తెలుగు, తమిళ భాషల్లో పలు సూపర్‌హిట్ సినిమాలు చేసిన ఏఎం రత్నం '7/జి బృందావన్ కాలనీ' సీక్వెల్ కోసం సన్నాహాలు మొదలుపెట్టారు. సెల్వరాఘవన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్టులో హీరోగా రవికృష్ణనే కొనసాగిస్తున్నారు. అయితే హీరోయిన్ ఎంపికపై సస్పెన్స్ కొనసాగుతున్న వేళ, మలయాళ నటి అనస్వర రాజన్ ఫైనల్ అయినట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్. 'రేఖాచిత్రం' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన అనస్వరకు ఇది భారీ అవకాశం కానుంది. అధికారిక ప్రకటన తేలాల్సి ఉన్నా, ఈ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. సీక్వెల్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది.

తెలుగు, తమిళ భాషల్లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించారు ఏఎం రత్నం. పెద్దరికం, కర్తవ్యం, భారతీయుడు, ఒకేఒక్కడు, ప్రేమికుల రోజు, ఖుషీ, 7/జి బృందావన్ కాలనీ, బంగారం.. వంటి సూపర్‌హిట్ చిత్రాలు నిర్మించారాయన. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా 'హరిహర వీరమల్లు' నిర్మిస్తున్నారు. ఈ మూవీ జూన్ 12న రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. నిర్మాతగా ఎందరికో సినీ జీవితాన్ని ఇచ్చిన ఏఎంరత్నం తన కుమారు రవికృష్ణని మాత్రం హీరోగా నిలబెట్టలేకపోయారు. ఆయన కెరీర్లో చెప్పుకోదగ్గ సినిమా ఏదైనా ఉందంటే అది బృందావన్ కాలనీ'. సెల్వ రాఘవన్ దర్శకత్వంలో 2004లో రిలీజైన ఈ సినిమా అప్పట్లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. తొలి చిత్రమే అయినప్పటికీ రవికృష్ణ యాక్టింగ్, సోనియా అగర్వాల్ అందచందాలు, యువన్ శంకర్‌రాజా స్వరపరిచిన గీతాలు ఈ సినిమాని బ్లాక్‌బస్టర్‌గా నిలబెట్టాయి.

రెండు దశాబ్దాల తర్వాత ఈ చిత్రానికి సీక్వెల్ తీసే పనిలో పడ్డారు మేకర్స్. మొదటి చిత్రానికి దర్శకత్వం వహించిన సెల్వ రాఘవన్ డైరెక్షన్లోనే ఏఎం రత్నం దీన్ని తీస్తున్నారు. అయితే ఈ మూవీలో హీరోయిన్ ఎవరన్న దానిపై కొంతకాలంగా సస్పెన్స్ కొనసాగుతోంది. 'లవ్‌టుడే' ఫేమ్ ఇవానా నటిస్తోందని కొంతకాలంగా వార్తలొచ్చినా అధికారిక ప్రకటన రాలేదు. అలాగే డైరెక్టర్ శంకర్ కుమార్తె అదితి శంకర్ పేరు ప్రచారం జరిగింది. ఇంకా చాలామంది పేర్లు వినిపిస్తుండగా.. ఎవరూ ఊహించని మరో పేరు తెరపైకి వచ్చింది. అదే అనస్వర రాజన్. ఈ పేరు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోయినా మలయాళం, హిందీ ప్రేక్షకులకు పరిచయమే. అయితే ఈ ఏడాది వచ్చిన 'రేఖాచిత్రం' అనే డబ్బింగ్ చిత్రంలో అనస్వర రాజన్ మనకూ పరిచయం అయిపోయింది.

'రేఖాచిత్రం'లో ఆమె అమాయకపు నటన, అందచందాలు ప్రేక్షకులను మెస్మరైజ్ చేశాయి. సూపర్‌హిట్‌గా నిలిచిన ఆ మూవీతో అనస్వరకు ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే 7/జి బృందావన్ కాలనీ సీక్వెల్‌లోనూ ఆమెను ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై నిర్మాతలు ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ అనస్వర హీరోయిన్‌గా దాదాపుగా ఫిక్స్ అయిపోయినట్లు కోలీవుడ్ టాక్. అదే నిజమైతే ఆమె పంట పండినట్లే. 2017లో వచ్చిన 'ఉదాహరణం సుజాత' మూవీతో మలయాళ చిత్రసీమలోకి అడుగుపెట్టిన అనస్వర ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించి మెప్పించింది. 2023లో మోహన్‌లాల్, ప్రియమణి కాంబోలో వచ్చిన 'నేరు' అనే కోర్టు డ్రామా ఆమెకు మంచి పేరు తీసుకొచ్చింది. అంధురాలిగా ఉంటూ బలాత్కారానికి గురైన బాధితురాలిగా ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఇక ఈ ఏడాది జనవరిలో వచ్చిన 'రేఖాచిత్రం'తో అనస్వర ఫేటే మారిపోయింది. హీరోయిన్ కావాలన్న కోరికతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన యువతి జీవితం అర్థంతరంగా ఎలా ముగిసిపోయింది అనే స్టోరీలైన్‌తో 'రేఖాచిత్రం' తెరకెక్కింది. థియేటర్లతో పాటు ఓటీటీలోనూ ఈ చిత్రం మంచి ఆదరణ దక్కించుకుంది.

# నూరేళ్లు సంతోషంగా ఉండాలి..



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు గత కొంతకాలంగా సినిమాలతో కంటే వ్యక్తిగత విషయాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో సామ్ డేటింగ్ లో ఉందంటూ కొన్ని రోజులుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇద్దరూ తరచుగా కలిసి కనిపిస్తుండటం, గుళ్ళూ గోపురాలు తిరుగుతుండటం, రాజ్ తో క్లోజ్ గా ఉన్న ఫోటోలను ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుండటంతో ఈ రూమర్స్ మరీ ఎక్కువయ్యాయి. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ వార్తలే కనిపిస్తున్నాయి. అవన్నీ రూమర్స్ అని సమంత మేనేజర్ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు రాజ్-సామ్ లను ఉద్దేశించి ఓ నటి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో సమంత నిర్మాణంలో రూపొందిన ఫస్ట్ మూవీ 'శుభం'. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ హారర్ కామెడీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి ప్రధాన పాత్రలు పోషించారు. సామ్ స్పెషల్ రోల్ లో అలరించింది. ఇటీవలే రిలీజైన ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా చిత్ర బృందం హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా సీనియర్ నటి మధుమణి మాట్లాడుతూ.. సమంత - రాజ్ నిడిమోరు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

"నేను 39 ఏళ్ల జర్నీలో చాలా సినిమాలు చేశాను. 3 నంది అవార్డులు, 2 ఫిలింఫేర్ అవార్డులు తీసుకున్నా. నాని దగ్గర నుంచి అనుష్క వరకూ.. అందరు హీరో హీరోయిన్లకు మదర్ గా నటించా. దాదాపు 400 చిత్రాల్లో యాక్ట్ చేశాను కానీ.. సమంతకు అమ్మగా ఒక్క సినిమా కూడా చేయలేకపోయాను. 'రంగస్థలం' సినిమాలో ఆమెతో కలిసి ఛాన్స్ మిస్ అయింది. ఆ బాధ ఎప్పుడూ ఉండేది. ఆమెను ఎప్పుడైనా కలుస్తానా? మాట్లాడతానా? కలిసి పనిచేస్తానా? అని ఒక ఆశ ఉండేది. సమంత ప్రొడక్షన్ లో రూపొందే సినిమాలో మదర్ క్యారక్టర్ కోసం టీం నన్ను సంప్రదించారు. అలా మొదలైంది ఈ శుభం"

"ఒక్క రోజు షూటింగ్ చేయగానే చికెన్ గన్యా వచ్చింది. నాలుగు నెలలు అడుగుతీసి బయటపెట్టలేని పరిస్థితి. అప్పటికే ఏడు సినిమాల్లో నటిస్తున్నా కానీ.. ఈ సినిమా మిస్ అవుతుందేమోనని భయపడ్డా. నా అదృష్టం కొద్దీ నాలుగు నెలల తర్వాత మళ్లీ 'శుభం'తో ప్రయాణం మొదలైంది. ఇప్పుడు ఆరు సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేస్తున్నా. ఇది తక్కువ బడ్జెట్ లో చేసిన చిన్న సినిమా అని అంటున్నారు. కానీ వాళ్ళు ఇచ్చిన ఆతిథ్యం చాలా గొప్పగా ఉంది. సమంత ప్రతీ ఒక్కరినీ ఎంతో బాగా చూసుకున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన సామ్ కు శుభం. రాజ్, సమంత శుభంతో ఈ జర్నీ మొదలు పెట్టారు. శుభంగానే ఇలాగే ఎల్లవేళలా సంతోషంగా ఉండాలి" అని మధుమణి చెప్పుకొచ్చింది. అంతేకాదు శతమానం భవతి అంటూ దీవించింది.రాజ్ డీకే తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్-2లో సమంత నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించింది. ఆ తర్వాత 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్ లో చేసింది. ప్రమోషన్స్ సమయంలో టీంతో కలిసి ఇద్దరూ తిరుమల వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. శ్రీకాళహస్తిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లేటెస్టుగా రాజ్ తో దిగిన ఓ ఫోటోని సమంత ఇంస్టా గ్రామ్‌లో షేర్ చేయడం హాట్ టాపిక్ గా నడుస్తోంది.

# నేను ప్రభాస్ ఫ్యాన్‌ని..శోభన్‌బాబు మా తాత అని తెలియదు




తెలుగు సినీ చరిత్రలో శోభన్ బాబు తనకంటూ ఓ అధ్యాయాన్ని లిఖించుకున్నారు. టాలీవుడ్ లో నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణలకు గట్టిగా పోటీగా నిలిచారు. కొన్ని దశాబ్దాలపాటు ప్రేక్షకులను అలరించిన ఆయన.. సోగ్గాడిగా అభిమానుల హృదయాల్లో నిలిచిపోయారు. అయితే శోభన్ బాబు తన వారసులను ఎవరినీ ఇండస్ట్రీకి పరిచయం చేయలేదు. దీనిపై సురక్షిత్ మాట్లాడుతూ.. "శోభన్ బాబు తన ఫ్యామిలీ నుంచి ఎవరూ సినిమాల్లోకి వెళ్లకూడదని స్ట్రిక్ట్ గా ఉన్నారని అందరూ అనుకుంటుంటారు. నిజానికి మాకు అలాంటి రూల్స్ ఏమీ లేవు" అని అన్నారు.

"అందరూ ఆయన్ను సోగ్గాడిగానే చూస్తారు కానీ, ఆ స్థాయికి చేరుకోడానికి ఎంతగా స్ట్రగుల్ అయ్యాడు, ఎంత హార్డ్ వర్క్ చేశాడనేది ఎవరికీ తెలియదు. అది అందరికీ సాధ్యమయ్యేది కాదు. అందుకే సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉండాలని మేమంతా నిర్ణయించుకున్నాం" అని సురక్షిత్ తెలిపారు. "10వ తరగతి చదువుతున్నప్పటి నుంచే నాకు సినిమా ఆఫర్స్ వచ్చాయి. చాలామంది దర్శక నిర్మాతలు వచ్చి నటించమని అడిగారు కానీ, నాకు యాక్ట్ చేయాలని ఎప్పుడూ అనిపించలేదు" అని చెప్పారు.

శోభన్ బాబు చనిపోయే సమయానికి తాను ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు సురక్షిత్ తెలిపారు. తనకు సురక్షిత్ అని నామకరణం చేసింది తన గ్రాండ్ ఫాదర్ శోభన్ బాబు అని చెప్పారు. ఫ్యామిలీలో అందరి పేర్లు ఉండాలని శోభన్ బాబు భావించారని, దాన్ని ముందుకు తీసుకెళ్తూ తన పిల్లలకు కూడా అదే అక్షరం వచ్చేలా పేర్లు పెట్టినట్లు వెల్లడించారు. కుటుంబంలో అందరి పేర్లూ ఎస్ లెటర్ తో ఉంటాయని, దాన్ని సెంటిమెంట్ గా మార్చుకున్నామన్నారు. తాను డాక్టర్ కావాలనేది శోభన్ బాబు విజన్ అని, ప్రస్తుతం ఆయన విజన్ లోనే నడుస్తున్నానన్నారు సురక్షిత్.

"చిన్నప్పటి నుంచే డాక్టర్ అవ్వాలని నన్ను ట్యూన్ చేశారు. మెడిసిన్ చదవాలని, పెద్ద డాక్టర్ అవ్వాలని మా తాత చెబుతూ ఉండేవారు. మా నాన్న కూడా అదే వృత్తిలో ఉండటంతో నాకు ఈజీ అయిపోయింది" అని సురక్షిత్ చెప్పారు. సినిమాలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఫ్యామిలీకి టైం కేటాయించేవారని, శోభన్ బాబుగా కాకుండా తనను తాతగానే చూడాలని అనుకునేవారని, అందుకే అంత పెద్ద స్టార్ హీరో అనే విషయం అప్పట్లో తనకు తెలియలేదని సురక్షిత్ అన్నారు. ఒకసారి శోభన్ బాబు పుట్టినరోజు కోసం స్వగ్రామానికి వెళ్తే.. తనని చూడటానికి ఊరంతా వచ్చారని, అప్పుడే తన తాత ఎంత ఫేమస్ అనేది తెలిసిందని చెప్పారు.

"ఇంట్లో అసలు సినిమాలు చూసేవాళ్ళం కాదు. తాత కూడా ఎంకరేజ్ చేసేవాడు కాదు. నేను ఆయన నటించిన సినిమాలు రెండే చూశాను. శోభన్ బాబు నటించిన సినిమాల్లో 'ఏమండీ ఆవిడ వచ్చింది' ఒక్కటే థియేటర్లో చూశాను" అని సురక్షిత్ అన్నారు. ఇప్పుడు తమిళనాడులో ఉండటం వల్ల తెలుగు సినిమాలు చూడటం చాలా తక్కువని, ప్రభాస్ కి తాను పెద్ద ఫ్యాన్ అని, 'బాహుబలి' తన ఫేవరేట్ మూవీ అని చెప్పారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,